teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్


నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 121 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 14 అక్టోబర్ 2025 | పేజీలు : 08 | వెల ' 5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు తొలిరోజుల 10 నామినేషన్లు

### రిటర్నింగ్ అధికారి సాయిరాం వెల్లడి



హైదరాబాద్, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైన వేళ నామినేషన్ల పర్వం జోరందుకుంది. తొలిరోజుల మొత్తం 10 నామినేషన్లు దాఖలైనట్లుగా జూబ్లీహిల్స్ రిటర్నింగ్ అధికారి సాయిరాం వెల్లడించారు. నామినేషన్లు దాఖలు చేసిన వారిలో రెండు

మిగతా 5 లో



## హైదరాబాద్ పోలీసుల సరికొత్త ఛాలెంజ్

- సేఫ్ రైడ్ ఛాలెంజ్ ప్రారంభించిన సీపీ సజ్జనార్
- బాధ్యతాయుత డ్రైవింగ్ ప్రోత్సహించడమే లక్ష్యం
- హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించి వీడియో తీసి ముగ్గురిని ట్యాగ్ చేయాలని సూచన
- సీట్‌బెల్ట్, హెల్మెట్, ఇతరులను ప్రేరేపించడంపై దృష్టి

.. వివరాలు 2లో



## కంచగచ్చిబౌలి భూముల వివాదంలో 'నిజాం' ట్విస్ట్

- యాజమాన్య హక్కులు తమవేనంటూ సుప్రీంకోర్టులో పిటిషన్
- తెలంగాణ ప్రభుత్వానికి లీగల్ నోటీసులు జారీ
- చెట్ల నరికివేతపై సుమోటో కేసు
- పర్యావరణ పునరుద్ధరణకు సుప్రీం ఆదేశాలు

.. వివరాలు 5లో



# లంచం తీసుకుంటే చూస్తూ ఊరుకోం

- పోలీస్ స్టేషన్లలో సివిల్ పంచాయితీలపై కఠిన చర్యలు
- ఫెయిర్ అండ్ ఫ్రెండ్లీ ప్రొఫెషనల్ పోలీసింగ్' నా ఫిలాసఫీ
- సిబ్బందికి డీజీపీ శివధర్ రెడ్డి లేఖ




హైదరాబాద్, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): ఫెయిర్ అండ్ ఫ్రెండ్లీ ప్రొఫెషనల్ పోలీసింగ్ తన ఫిలాసఫీ అనే మరొకసారి స్పష్టం చేశారు తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి. ఈ మేరకు రాష్ట్ర పోలీస్ సిబ్బందికి లేఖ రాశారాయన. ప్రజల భద్రత మన ప్రధాన బాధ్యత. పోలీస్ సిబ్బంది వెల్ఫేర్ నా వ్యక్తిగత ప్రయారిటీ. పోలీస్ స్టేషన్లలో సివిల్ వివాదాలకు తావు లేదు. సివిల్ వివాదాల కోసం సివిల్ కోర్టులున్నాయి. పోలీస్ స్టేషన్ అడ్డాగా సివిల్ పంచాయితీ చేస్తే చర్యలు తీసుకుంటాం.

యూనిఫాం, కరప్షన్ ఒకే దగ్గర ఉండవు. ఒక్కడూ లంచం తీసుకుంటే డిపార్ట్‌మెంట్ మొత్తానికి చెడ్డ పేరు వస్తుంది. డిపార్ట్‌మెంట్‌లో లంచం తీసుకుంటే కఠినంగా ఉంటాము. బేసిక్ పోలీసింగ్‌తో పాటు టెక్నాలజీను వాడాలి. పేదవారికి కష్టంలో, ఆపదలో పోలీస్ ఉన్నాడని గుర్తు చేయండి. ఆపదలో ఆదుకున్న వాళ్ళని పేదవారు ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుంటారు అని డీజీపీ లేఖలో పేర్కొన్నారు.

## కారు కావాలో బుల్డోజర్లు కావాలో నిర్ణయించుకోవాలి

- కాంగ్రెస్ హైకమాండ్‌కు దెబ్బ తగలాలి
- అజారుద్దీన్‌ను మోసం చేసినట్టే.. బీసీలను మోసం చేశారు: కేటీఆర్
- బుద్ధి చెప్పడానికి ఇదే సరైన సమయం
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కేటీఆర్ వాఖ్యలు



హైదరాబాద్, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో



## తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలు

- నైరుతి రుతుపవనాల తిరోగమనం ప్రభావం
- 15 జిల్లాలకు భారీ వర్ష సూచన
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

02



## మేడారం జాతర అభివృద్ధిపై రూ.251 కోట్లు

- జాతర మాస్టర్ ప్లాన్‌పై ఉన్నత స్థాయి సమీక్ష
- నాపై ఫిర్యాదుకు ఏముంటుంది?
- రూ.70 కోట్ల కాంట్రాక్టుల కోసం తాపత్రయం లేదన్న మంత్రి పొంగులేటి
- 90 రోజుల్లో మేడారం శాశ్వత పనులు పూర్తి

02

## తెలంగాణలో కొత్త ఎస్సీ వర్గీకరణ అమలు

- మీ సేవ ద్వారా ధ్రువపత్రాలు జారీ : మంత్రి శ్రీధర్ బాబు
- ప్రతియేడు నాలుగు లక్షల మంది పౌరులకు ప్రయోజనం



02

## సంక్షేమ హాస్టళ్లపై స్పెషల్ ఫోకస్ పెట్టాలి

అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ

కంట్రోల్ కమాండ్ సెంటర్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష



హైదరాబాద్, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై అధికారులు స్పెషల్ ఫోకస్ పెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ కమాండ్ సెంటర్‌లో వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో

మిగతా 2 లో



తెలంగాణ ఉద్యమ తరహాలో

## బీసీ రిజర్వేషన్ల పోరాటం

- ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా ప్రణాళిక
- త్వరలో బీసీ జేఏసీ ఏర్పాటు

.. వివరాలు 2లో



## డ్రైవర్ల గుత్తాధిపత్యంపై ఉద్యోగుల తిరుగుబాటు

- ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో పక్కదారిపడుతున్న పరిపాలన
- వైద్య విధాన పరిషత్ యూనియన్ తీవ్ర ఆగ్రహం
- ఉన్నత స్థాయి విచారణకు యూనియన్ డిమాండ్




జిల్లా కేంద్ర ఆసుపత్రిగా మారినా, ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో పరిస్థితులు మాత్రం మారడం లేదు. వైద్య సేవలు అందించాల్సిన వాతావరణానికి బదులుగా, కొందరు వ్యక్తిగత కారు డ్రైవర్లు మరియు వారి అనుచరుల గుత్తాధిపత్యం, అధికార పెత్తనం రాజ్యమేలుతోందని, ఇది ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

02


# డ్రైవర్ల గుత్తాధిపత్యంపై ఉద్యోగుల తిరుగుబాటు




## ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో పక్కదారిపడుతున్న పరిపాలన

## వైద్య విధాన పరిషత్ యూనియన్ తీవ్ర ఆగ్రహం

## ఉన్నత స్థాయి విచారణకు యూనియన్ డిమాండ్






ములుగు, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్ర ఆసుపత్రిగా మారినా, ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో పరిస్థితులు మాత్రం మారడం లేదు. వైద్య సేవలు అందించాల్సిన వాతావరణానికి బదులుగా, కొందరు వ్యక్తిగత కారు డ్రైవర్లు మరియు వారి అనుచరుల గుత్తాధిపత్యం, అధికార పెత్తనం రాజ్యమేలుతోందని, ఇది ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ, ఆసుపత్రిలో డ్రైవర్ల జోక్యం, పెత్తనం ఏ మాత్రం తగ్గకపోవడంపై ఉద్యోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, దీనిని మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నారు.



**డ్రైవర్లే 'స్పెషల్ సీసీ'లు**

యూనియన్ ప్రధానంగా లేవనెత్తుతున్న అంశం డ్రైవర్ల పాత్ర. డ్రైవర్ల యొక్క పాత్ర పరిధిని దాటి, వారు స్పెషల్ సీసీలుగా వ్యవహరిస్తూ, ఇతర ఉద్యోగులపై లేనిపోని నిందలు మోపుతూ, తీవ్ర నిరాశకు గురిచేస్తున్నారని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది ఉద్యోగులు, తమ స్వప్రయోజనాల కోసం అంటే, ఇతరులకు MNR (మెడికల్ నాన్-రిఇంబర్స్‌మెంట్) ఇప్పిస్తామని, లేదంటే వారి బంధువులకు ల్యాబ్ సౌకర్యం కల్పిస్తామని లేనిపోని ఆశలు చూపి - కొంతమంది అమాయక ఉద్యోగులను బలి చేస్తున్నారని, ఇతరులపై అబద్ధాలు చెప్పి వేధింపులకు పాల్పడుతున్నారని యూనియన్ నాయకులు ఆరోపిస్తున్నారు.

**యూనియన్ డిమాండ్లు:**

తగిన చర్యలు: ఆసుపత్రిలో పెత్తనం చెలాయిస్తూ, ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న వారిపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ ని ప్రత్యేకంగా కోరుతోంది.

అధికారులకు మొర: ఈ విషయంపై కలెక్టర్, మంత్రిని ఆశ్రయించి, ములుగు ఆసుపత్రిలో జరుగుతున్న అరాచకాలపై ఉన్నత స్థాయి విచారణకు డిమాండ్ చేస్తామని యూనియన్ హెచ్చరించింది.

పారదర్శకత: ఒకే ఆసుపత్రిలో పనిచేస్తున్నాం కాబట్టి, ఎవరి చర్యలు ఏమిటో అందరికీ తెలుసునని, ఈ విషయంలో ఎవరికీ భయం లేదని యూనియన్ స్పష్టం చేసింది. ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలకు అంతరాయం కలగకుండా, ఉద్యోగులకు గౌరవప్రదమైన వాతావరణం నెలకొల్పేందుకు ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని యూనియన్ స్పష్టం చేసింది.

## యూనిఫాంపై వివాదం... ANMలకు అవమానం

ఆసుపత్రిలో అత్యంత బాధాకరమైన విషయం ఏమిటంటే, నిన్న మొన్నటి వరకు కొందరు ఉన్నత స్థాయి సిబ్బంది (స్పెషల్ సీసీలుగా చెప్పుకుంటున్న డ్రైవర్లు) %ూచీవీ% (ఆక్సిలరీ నర్సింగ్ మిడ్‌వైఫ్) లను, ఇతర స్టాఫ్ నర్స్‌లను లక్ష్యంగా చేసుకుని వేధించడం. డ్యూటీలో యూనిఫాం (ఆప్రాన్) ధరించిన వారిని సైతం "యూనిఫాం వేసుకోవద్దు" అని ఆదేశించడం ఎంతవరకు సమంజసమని యూనియన్ ప్రశ్నిస్తోంది. నిబంధనల ప్రకారం, యూనిఫాం వేసుకోని వారిని ప్రశ్నించే హక్కు ఉన్నతాధికారులకు మాత్రమే ఉంటుంది. కానీ, యూనిఫాం ధరించి విధుల్లో ఉన్న ఉద్యోగులను అడ్డుకోవడం, అనరాని మాటలు అనిపించడం పూర్తిగా అవమానకరం, నిబంధనలకు విరుద్ధమని యూనియన్ నాయకులు ధ్వజమెత్తారు.

**అవమానాలు భరించలేక... దరఖాస్తులు**

ములుగు ఆసుపత్రిలో జరుగుతున్న రోజువారీ సంఘటనలు, అవమానకర చర్యల పట్ల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. తమను వెంటనే ఇతర ప్రదేశాలకు లేదా మొదట కేటాయించిన స్థానాలకు పంపించాల్సిందిగా కోరుతూ జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారికి లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసుకున్నారంటే, ఇక్కడి వాతావరణం ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

# హైదరాబాద్ పోలీసుల సరికొత్త ఛాలెంజ్




హైదరాబాద్, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): పౌరుల్లో బాధ్యతాయుత డ్రైవింగ్ అలవాట్లను ప్రోత్సహించే లక్ష్యంతో, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ తాజాగా ఛ%ూఖటవ=అఎవజష్ట్రుశ్రీశ్రీవఅస్త్రవ% అనే సోషల్ మీడియా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం రోడ్డు భద్రతను వైరల్ ట్రెండ్‌గా మార్చడమే ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది. ఈ క్యాంపెయిన్‌లో భాగంగా వాహనదారులు ప్రయాణం ప్రారంభించే ముందు హెల్మెట్ ధరించడం లేదా సీట్‌బెల్ట్ కట్టుకోవడం వంటి భద్రతా చర్యలను చూపిస్తూ ఒక చిన్న వీడియో లేదా ఫోటో తీసి, ముగ్గురు స్నేహితులను లేదా కుటుంబ సభ్యులను ట్యాగ్ చేసి అదే చేయమని ఆహ్వానించాలని సూచించారు. ఈ విధానం సోషల్ మీడియా ద్వారా యువతలో ప్రయాణికులలో రోడ్డు భద్రతపై అవగాహన పెంచే రిపిల్ ఎఫెక్ట్ సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకుంది. సేఫ్టీ ఎప్పుడూ ఫ్యాషన్ అవుట్ కాదు. ప్రతి ప్రయాణం మనను మనం, మన ప్రేమితులను రక్షించుకునే నిర్ణయంతో మొదలవుతుంది అని సజ్జనర్ తెలిపారు. మనం అందరం కలిసి సేఫ్టీని 2025లో కూలెస్ట్ ట్రెండ్‌గా మార్చుదాం అని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ప్రయాణానికి ముందు సీట్‌బెల్ట్ కట్టుకోవడం, హెల్మెట్ ధరించడం, ఇతరులను ప్రేరేపించడం వంటి మూడు ముఖ్యమైన చర్యలను ఈ కార్యక్రమం గుర్తు చేస్తుంది. ప్రజల భాగస్వామ్యాన్ని డిజిటల్ ఛాలెంజ్ రూపంలో కలిపి, నగర రహదారులపై భద్రతా సంస్కృతి, బాధ్యతను పెంపొందించడమే ఈ ప్రయత్నం లక్ష్యం. హైదరాబాద్ పోలీసులు ఇటీవల కాలంలో సోషల్ మీడియా, డిజిటల్ వేదికలను వినియోగిస్తూ ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను సృజనాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఛ%ూఖటవ=అఎవజష్ట్రుశ్రీశ్రీవఅస్త్రవ% ద్వారా, వారు భద్రతా నియమాలను పాటించడం ఒక ఉద్యమంగా మార్చాలని ఇప్పుడు కొత్తగా ప్రయత్నం చేస్తున్నారు.

# మేడారం జాతర అభివృద్ధిపై రూ.251 కోట్లు



ములుగు, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): మేడారం జాతర అభివృద్ధిపై రివ్యూ మీటింగ్ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనపై మంత్రి కొండా సురేఖ ఫిర్యాదు చేశారని అనుకోవటం లేదని అన్నారు. తనపై ఫిర్యాదు చేయటానికి ఏముంటుందని అన్నారు. సోమవారం మేడారం సందర్శించిన మంత్రులు పొంగులేటి, సీతక్క. జాతర అభివృద్ధిపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. 2026 మహా జాతర ఏర్పాట్లు, మాస్టర్ ప్లాన్ పై జిల్లా కలెక్టర్, ఎస్పీ తో సహా ఇతర ఉన్నతాధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రెస్ మీట్ నిర్వహించిన మంత్రి పొంగులేటి రూ.70 కోట్ల కాంట్రాక్ట్ కోసం తాపత్రయ పడే అంత అవసరం తనకు లేదన్నారు. మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగా రూ. 251 కోట్ల నిధులు కేటాయించినట్లు చెప్పారు. మంత్రులు సీతక్క, సురేఖ ఇద్దరూ సమ్మక్క సారక్క లాగ పనిచేస్తున్నారని కొనియాడారు. భక్తుల భద్రత, రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఆధునీకరణ పనులు చేస్తున్నట్లు తెలిపారు మంత్రి. 90 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని అన్నారు. రాతి కట్టడాలకు కావల్సిన గ్రానైట్ పొరుగు రాష్ట్రాల నుండి తెప్పిస్తున్నట్లు చెప్పారు. శాశ్వత ప్రతిపాదకన పనులు చేస్తున్నామని అన్నారు. ఆదివాసీల ఆచార సంప్రదాయాలకు విఘాతం కలుగకుండా నిర్మాణాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. గత జాతరకు కోటిమంది భక్తులు హాజరయ్యారని ఈసారి భక్తుల సంఖ్య డబుల్ అవుతుందని అంచనాలు వేస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణలో కొత్త ఎస్సీ వర్గీకరణ అమలు

హైదరాబాద్, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కొత్త షెడ్యూల్ కులాల వర్గీకరణ విధానాన్ని 'మీ సేవ' కేంద్రాల ద్వారా విజయవంతంగా అమలు చేసినట్లు సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు సోమవారం వెల్లడించారు. ఈ కొత్త విధానంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల మంది పౌరులు లాభపడనున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని అన్ని మీ సేవ కేంద్రాలను కొత్తగా ఉపవర్గీకరించిన షెడ్యూల్ కుల గ్రూపులతో అప్‌డేట్ చేశాం. ఇకపై పౌరులు తమ వర్గానికి సరిపడే ధ్రువపత్రాలను సులభంగా పొందగలరు అని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. తెలంగాణ చట్టం నంబర్ 15-2025 మరియు జీ.ఓ.ఎంఎస్. నంబర్ 9 (షెడ్యూల్ కులాల శాఖ, తేదీ 14-04-2025) ప్రకారం ఈ వర్గీకరణ వ్యవస్థను మీ సేవలో అమలు చేసినట్లు ఆయన తెలిపారు. రిజర్వేషన్లను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా అమలు చేయడంలో ఈ చర్య కీలకమైన ముందడుగు అని ఆయన అన్నారు. ఈ మార్పులతో ప్రతి సంవత్సరం మీ సేవ ద్వారా షెడ్యూల్ కుల ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసే నాలుగు లక్షల మంది పౌరులు ప్రయోజనం పొందనున్నారని మంత్రి వెల్లడించారు. అంతేకాకుండా, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, బీసీ కుల ధ్రువపత్రాల పునర్ముద్రణ (రీఇష్యూ) సదుపాయాన్ని కూడా ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. పునర్ముద్రిత ధ్రువపత్రంలో ఆమోదించిన అధికారి, పునర్ముద్రణ తేదీ వివరాలు స్పష్టంగా ఉంటాయి. ఇది ప్రజలకు మరింత సౌలభ్యం కలిగించే డిజిటల్ చర్య అని ఆయన వివరించారు. ప్రజా సేవల డిజిటల్ రూపాంతరంపై దృష్టి సారిస్తూ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మీ సేవను ప్రతి పౌరుడికి వేగవంతమైన, న్యాయమైన, ఖచ్చితమైన సేవలు అందించే వేదికగా మేము తీర్చిదిద్దుతున్నాం. ఈ చర్యలు తెలంగాణ ప్రభుత్వం సమానత్వం, సాంకేతిక సాధికారత పట్ల చూపిస్తున్న నిబద్ధతను ప్రతిబింబిస్తాయి అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మీ సేవ కేంద్రాలు మరియు అధికారిక మీ సేవ వెబ్‌సైట్ ద్వారా ఈ సేవలు అందుబాటులో ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు.

# కారు కావాలో 'బుల్డోజర్లు' కావాలో నిర్ణయించుకోవాలి



మొదటి పేజీ తరువాయి

పాల్గొన్న కేటీఆర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి లాంటి దివాళా కోరు ముఖ్యమంత్రిని ఎక్కడా చూడలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. గతంలో జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తరపున అజారుద్దీన్ పోటీ చేశారు. ఇప్పుడు ఎమ్మెల్సీ అంటూ అజారుద్దీన్‌ను మభ్యపెట్టి పక్కకు పెట్టారని విమర్శించారు. అజారుద్దీన్‌ను ఎలా మోసం చేశారో సేమ్ బీసీలను కూడా అలాగే మోసం చేశారని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని నమ్మించి చివరకు కోర్టుల మీద నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. అందుకే కాంగ్రెస్ బుద్ధి చెప్పాలని అందుకే ఇదే సరైన సమయం అని అన్నారు. జూబ్లీహిల్స్‌లో దెబ్బ కొడితే ఢిల్లీలో ఉన్న కాంగ్రెస్ హైకమాండ్‌కు దెబ్బ తగలాలని పిలుపునిచ్చారు. కారు కావాలో బుల్డోజర్లు కావాలో జూబ్లీహిల్స్ ప్రజలే నిర్ణయించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ నేతలు అప్పుడే అక్రమాలకు తెరతీశారు. జూబ్లీహిల్స్‌లో ఒకే ఇంట్లో 43 ఓట్లు రాయించారని ఆరోపించారు. దొంగ ఓట్లను ఎదుర్కోవడంపై పార్టీ పరంగా దృష్టి సారించామని చెప్పారు. హైదరాబాద్‌లో సాధారనంగా ఓటింగ్ తక్కువ ఉంటుంది. బీఆర్ఎస్ నేతలు దగ్గరుండి ఓట్లు వేసేలా చూసుకోవాలని కోరారు.

# తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలు

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల తిరోగమనం కొనసాగుతోందని, మూడు రోజులపాటు రాష్ట్రంలో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. నైరుతి రుతుపవనాల తిరోగమన ప్రభావంతో రాష్ట్రంలో మూడ్రోజులు అక్కడక్కడా మోస్తరు నుంచి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. సోమ, మంగళవారం పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల, హైదరాబాద్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉన్నట్లు వెల్లడించింది. అలాగే గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీయడంతోపాటు పిడుగులు కూడా పడే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ సూచించింది.

# సంక్షేమ హాస్టళ్లపై స్పెషల్ ఫోకస్ పెట్టాలి



మొదటి పేజీ తరువాయి

ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ విభాగాల పనితీరు, పథకాల అమలుపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశాలు జారీ చేశారు. పూర్తి స్థాయి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో అకౌంటబిలిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. హాస్టళ్లలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పూర్తిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు అందించే భోజనం క్వాలిటీ చెక్‌కు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని తెలిపారు. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోలన్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు వారికి చేరుతున్నాయో లేదో ధృవీకరించాలని పేర్కొన్నారు. మౌలిక వసతులకు సంబంధించి ప్రతి హాస్టల్‌లో పరిస్థితులపై పూర్తి స్థాయి డేటాను అప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలని అన్నారు. ఇందుకు సంబంధించి ప్రాంతాల వారీగా హాస్టళ్లను సమీపంలో ఉన్న మెడికల్ కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లతో లింక్ చేయాలని అధికారులకు సూచించారు. తరచూ హాస్టళ్లను సందర్శించి హెల్త్ చెకప్స్ చేసేలా చూడాలని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి ప్రతి నెలా గ్రీన్ ఛానల్‌లో నిధులు అందించేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ రిజర్వేషన్ల పోరాటం

హైదరాబాద్, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో బీసీ రిజర్వేషన్‌ల సాధన కోసం మరో మహా ఉద్యమానికి బీసీ సంఘాల విద్యార్థి నాయకులు సమరశంఖం పూరించారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంలో అన్ని బీసీ కులాల సంఘాల ప్రతినిధులు, విద్యార్థి నాయకులు పాల్గొని అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్‌ల సాధన కోసం తెలంగాణ ఉద్యమం తరహాలో సమగ్ర ప్రణాళికతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. ఇందుకోసం ఉస్మానియా యూనివర్సిటీని కేంద్రంగా తీసుకొని అన్ని యూనివర్సిటీల బీసీ విద్యార్థి సంఘాలను, యువజన, కుల సంఘాలను ఏకతాటిపైకి తీసుకురావాలని తీర్మానించారు. తెలంగాణ ఉద్యమంలో నిర్వహించిన వంట వార్పు, సకల జనుల సమ్మె, సాగరహారం, రహదారుల దిగ్బంధనం వంటి కార్యక్రమాల మాదిరిగా, అదే స్థాయిలో బీసీ ఉద్యమాన్ని నిర్మించేందుకు నిర్ణయించుకున్నట్లు నాయకులు తెలిపారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో బీసీ జేఏసీ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

# క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): క్రీడలు శారీరక దృఢత్వానికి మాత్రమే కాకుండా సిబ్బంది విధుల పట్ల క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందిస్తాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో అటవీశాఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం జోన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025ను సీసీఎఫ్ డా ప్రభాకర్ రావుతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే అటవీశాఖ సిబ్బందితో కలిసి వాలీబాల్ ఆడి, క్రీడల యొక్క స్ఫూర్తిని ప్రదర్శించారు. కలెక్టర్ స్మాష్‌లు, ఎస్పీ సర్వీసులు చేయగా సిబ్బంది ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా జోన్ స్థాయి అధికారుల మధ్య వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, చెస్, క్యారం, బ్యాడ్మింటన్ వంటి క్రీడా పోటీలు నిర్వహించబడ్డాయి. అలాగే సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణపై నాటకాలు, పాటలు కూడా ప్రదర్శించనున్నారని సీసీఎఫ్ డా ప్రభాకర్ రావు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో అటవీ శాఖ సిబ్బంది సేవలను అభినందించారు. క్రీడలు ఆడటం వల్ల మానసిక వత్తిడిని జయించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది, మండల అటవీ అధికారులు, పరిశీలకులు, సామాజిక అటవీ సిబ్బంది, గ్రామ అటవీ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జోన్ స్థాయిలో విజేతలకు చివరి రోజు పురస్కారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడనుంది. ప్రారంభ మ్యాచ్ తొలుత ములుగు, ఆసిఫాబాద్ జిల్లాల జట్లు తలపడ్డాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, ఐదు జిల్లాల డీఎఫ్‌ఓలు, అటవీ శాఖ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి మొత్తం 41 దరఖాస్తులు స్వీకరించామని, వాటిని సంబంధిత శాఖాధికారులకు తక్షణ పరిష్కారానికి ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావాలనే ఉద్దేశంతో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అధికారులు ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతగా తీసుకోవాలని, సమయానికి చర్యలు తీసుకుని నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా, పారదర్శకంగా సేవలు అందించాలని అన్ని శాఖల అధికారులను ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైని ఉప కలెక్టర్ నవీన్ రెడ్డి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర




రేగొండ, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం, భాగిర్తి పేట గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీపతి నాగరాజు గారి సోదరుడు శ్రీపతి రమేష్ – స్వాతి ల కుమారుడు మన్విత్ మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్ని వారిని ఆశీర్వదించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి కుటుంబంలో మీ కుటుంబ సభ్యునిగా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని,ఈ సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు తెలియజేశారు. వారి వెంట మండల మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారులు వసతి గృహాలను తనిఖీ చేయాలి

**ప్రజావాణిలోని దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): ప్రత్యేక అధికారులు అన్ని వసతి గృహాలను తనిఖీ తనిఖీ చేయాలని, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ లతో కలిసి ఆయన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ వసతి గృహాలలో ఈరోజు, రేపు, ఎల్లుండి, మూడు రోజులు ప్రత్యేక అధికారులు తనిఖీ నిర్వహించి, పరిసరాలను పరిశీలించి, పిల్లలతో కలిసి భోజనం చేసి, వసతి గృహాలలో ప్రస్తుత పరిస్థితులను గమనించాలని ఆయన ఆదేశించారు. ప్రత్యేక అధికారులు వారి పర్యటన కార్యక్రమంలో పక్కాగా వసతి గృహాల నిర్వహణ తనిఖీలు చేసి నివేదికను సమర్పించాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని, సబ్జెక్టుల వారిగా విద్యాబోధనలో అందించి ఉత్తమ ఫలితాలు వచ్చే విధంగా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. షెడ్యూలు ప్రకారం నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించే ఈ విధంగా వసతి గృహాల ప్రిన్సిపల్లను, వార్డెన్లు, టీచర్లను ఆదేశించాలని ఆయన సూచించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులలో మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామానికి చెందిన ఎస్. నారాయణ ఎడ్జెర్ల గ్రామంలోని మండల ప్రజపరిషత్ ప్రాథమికోన్నత పాటశాలలో వివిధ పనులకు సంబందించిన పనులకు గాను ఎటువంటి మినహాయింపు లేకుండా బిల్లులను ఇప్పించగలరని కోరారు. బెస్ట్ అవేలబుల్ స్కీం ద్వారా అడ్మిషన్ పొందిన జిల్లాకు చెందిన విద్యార్థుల తల్లి తండ్రులు తమ పిల్లలు ఈ స్కీం ద్వారా అడ్మిషన్ పొంది వివిధ ప్రైవేట్ పాటశాలల్లో చదువుతున్నారని అట్టి మా పిల్లల యొక్క ఫీజులు ప్రభుత్వం ద్వారా సకాలంలో చెల్లింపు జరగకపోవడం వలన విద్యార్థులను ప్రైవేటు పాటశాలల యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఉన్నతాదికారులు తక్షణమే స్పందించి పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాపరిధి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గత 9 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంటిజెంట్ వర్కర్స్ 2021–2022 సంవత్సరము తర్వాత అప్పటి నుండి ఇప్పటివరకు ఎలాంటి జీతభత్యాలు లేవని తమ యొక్క జీతభత్యాలు ఇప్పించగలరని కోరారు. నెల్లికుదురు మండలం మునిగలవీడు గ్రామానికి చెందిన ఆమంచి లక్ష్మి తనకు ఇందిరమ్మ కమిటీ తీర్మానం ద్వారా ఇందిరమ్మ ఇంటికి ఎంపిక అయ్యాయని దయతో అధికారులు ఇందిరమ్మ ఇంటికి సంబందించిన ఉత్తర్వులను ఇప్పించగలరని కోరారు. వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజావాణిలో ప్రజలు చేసుకున్న (46) దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సంబంధిత విభాగానికి పంపి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిపిఓ హరిప్రసాద్, పశు వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీ రామ్ నాయక్, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, గ్రౌండ్ వాటర్ అధికారి వేముల సురేష్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, సర్వే ల్యాండ్ అధికారి నరసింహమూర్తి, వెల్ఫేర్ అధికారిని సబిత, ఎస్సీ, బిసి వెల్ఫేర్ అధికారులు శ్రీనివాసరావు, శ్రీనివాస్, జిఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి, లిడ్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు రాఘవరెడ్డి, వినోద్, జిల్లాలోని మున్సిపల్ కార్యాలయల మేనేజర్లు, డిప్యూటీ తహసిల్దార్లు, అన్ని విభాగాల సిబ్బంది ఈ ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మేడారం అభివృద్ధి పేరుతో దోపిడీ

**మంత్రుల కాంట్రాక్టుల రగడను తీవ్రంగా ఖండిస్తున్నాం**

**ఆదివాసీ అస్తిత్వంపై పెత్తందారుల దాడిని ఆపాలి**

**బడే నాగజ్యోతీ**



ములుగు, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేడారం సమ్మక్క- సారలమ్మ జాతర అభివృద్ధి పనుల్లో చోటుచేసుకుంటున్న అవకతవకలు, కాంట్రాక్టర్ల కమిషన్లు మరియు మంత్రుల మధ్య బహిరంగ టెండర్ల రగడపై బడే నాగజ్యోతీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మేడారం జాతర ఖ్యాతిని మంటగలుపుతున్న పాలకులు కేవలం కమిషన్లు, కాంట్రాక్టుల కోసమే పాలకులు, మంత్రులు హడావిడి చేస్తున్నట్లు కనిపిస్తోంది. రూ. 71 కోట్ల విలువైన టెండర్ల విషయంలో మంత్రులు శ్రీమతి కొండా సురేఖ, శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల మధ్య విభేదాలు, ఫిర్యాదులు బహిరంగంగా బయటపడటం ఈ దోపిడీకి నిదర్శనం అని బడే నాగజ్యోతీ విమర్శించారు. సంస్కృతి పట్ల నిర్లక్ష్యం మేడారం జాతర అనేది యావత్ దేశ ప్రజల విశ్వాసం మరియు ఆదివాసీ అస్తిత్వానికి, సంస్కృతికి ప్రతీక. కానీ, పనుల కేటాయింపులో పెత్తందారుల, పెట్టుబడిదారుల జోక్యం పెరిగి, సమ్మక్క–సారలమ్మ పౌరుషాన్ని, కొమురం భీం వారసత్వాన్ని ప్రశ్నించే విధంగా ఈ జాతరను కేవలం లాభార్జన జాతరగా మార్చే ప్రక్రియ.

# క్రీడల్లోనూ వెల్ఫేర్ విద్యార్థినుల ప్రభంజనం

**హ్యాండ్‌బాల్‌లో చాంపియన్ టైటిల్ కైవసం చేసుకున్న TSWRDC(W) వెస్ట్ విద్యార్థులు**



హనుమకొండ జిల్లా, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీ ఇంటర్‌కాలేజియేట్ టోర్నమెంట్ (వుమెన్) %–% 2025లో వెల్ఫేర్ విద్యార్థినులు తమ ప్రతిభను చాటారు. అక్టోబర్ 11 నుండి 13 వరకు బొల్లికుంటలోని వాగ్దేవి కాలేజీలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ, వరంగల్ వెస్ట్ విద్యార్థినులు హ్యాండ్‌బాల్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించారు. జట్టు చూపిన సమన్వయం, క్రీడాస్ఫూర్తి, పట్టుదల విశేషంగా ప్రశంసలు అందుకుంది. విజేతలుగా నిలిచిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్ గోలి శ్రీలత, సిబ్బంది అభినందించారు. మన విద్యార్థినులు విద్యలోనే కాకుండా క్రీడలలోనూ తమ ప్రతిభను చాటడం గర్వకారణం. ఈ విజయం వారికి మరింత ఆత్మవిశ్వాసం నింపుతుంది అని ప్రిన్సిపాల్ తెలిపారు.



# ప్రజల విజ్ఞప్తులను వేగవంతంగా పరిష్కరించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



జనగామ జిల్లా, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) బెన్ షాలోమ్ లతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి 38 దరఖాస్తులు స్వీకరించారు. అందులో కొన్ని దరఖాస్తులు ఇలా ఉన్నాయి. లింగాల ఘన్పూర్ మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన విశ్రాంత అధ్యాపకులు నడిగోటి సోమయ్య తన దరఖాస్తు అందిస్తూ సర్వే నెంబర్ 263 పట్టా భూమిలో 25 ఎకరాల భూమి ఉందని, 1938లో వర్షపు నీరు చెరువుకు వెళ్లేందుకు నీటిపారుదల శాఖ పంట కాల్వ నిర్మించిందని, ప్రస్తుతం శివరాత్రి ఐలయ్య అనే వ్యక్తి దౌర్జన్యంగా కన్నీలు పాతి వర్షపు నీరు చెరువుకు వెళ్లకుండా అడ్డుకొని పంట కాల్వను పూడ్చి వేయడంతో తన భూమిలో నీరు నిలుస్తున్నదని అధికారులు తగు చర్య తీసుకోవాలని విజ్ఞప్తి అందించారు. జనగామ మండలం చౌడారం గ్రామానికి చెందిన ముక్క రాజయ్య తన తండ్రి పేరుతో ఉన్న భూమి సర్వే నెంబర్ 10/ 79 లోని 1.20 ఎకరం మల్ల భూమిని వారసత్వంగా పట్టా మార్పిడి చేసి ఇవ్వాలని కోరారు. బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లి కి చెందిన తాలిరెడ్డి మధుసూదన్ రెడ్డి గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 202లో పూర్వీకుల నుండి సంక్రమించిన 1.10 ఎకరంలో భూమి కి రైతుబంధు అందుతుందని తన భూమి లేదని దయాధులు చెబుతున్నారని, అట్టి భూమికి హద్దులు చూపించి ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దేవరుప్పల మండలం నిర్మల గ్రామానికి చెందిన దూదేకుల జమాల్ సర్వేనెంబర్ 260లో 20 గుంటలు 290 లో 20 గుంటలు పాత పుస్తకంలో నమోదుగా ఉన్నదని కొత్త పుస్తకంలో ఎక్కించి ఇవ్వాలని దరఖాస్తు అందించారు. స్టేషన్ఘన్పూర్ కు చెందిన సముద్రాల శంకర్ తనకు స్టేషన్ఘన్పూర్ శివారులో 494/సి, 500/1 లో 3.20 ఎకరముల భూమి ఉందని, కాస్తు లో ఉన్నానని పుస్తకంలో నమలి గొండ లో అని తప్పుగా నమోదయినందున స్టేషన్ఘన్పూర్ శివారు అని నమోదు చేసి ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును సమగ్రంగా సమీక్షించి సంబంధిత అధికారులకు అందజేయడం జరుగుతుందని, సమస్యలను తప్పనిసరిగా పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ గ్రీవెన్స్ డే లో జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీఓ లు గోపిరామ్, డి.ఎస్.వెంకన్న, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి వసంత, గృహనిర్మాణ శాఖ పీడీ మాత్రు నాయక్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ.శ్రీకాంత్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణికి 80 ఫిర్యాదులు



వరంగల్ జిల్లా, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. స్వీకరించిన 80 అర్జీలలో అధికంగా రెవెన్యూ 40, జిడబ్ల్యూఎం సి 6, హౌసింగ్ 4, డి ఆర్ డి ఓ 4, మిగతా 26 దరఖాస్తులు వివిధ శాఖల దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందిస్తూ, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులై వివిధ శాఖల్లో విధులు నిర్వర్తిస్తూ తల్లిదండ్రుల పోషణ బాధ్యతలను విస్మరించారని వృద్ధులైన తల్లిదండ్రులు ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కు విన్నవించుకోగా, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి వారి పిల్లలకు చారవాణిలో సంభాషించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి గణపతి, ఆర్డీఓ ఉమారాణి, డిడబ్ల్యూ ఓ, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయ పనులు పూర్తి చేయాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మంజూరైన కేంద్రీయ విద్యాలయానికి సంబంధించి తాత్కాలిక తరగతి గదులకై కేటాయించబడిన భవనానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. పాత కొత్తగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనంద ఖనిలో గల భవన సముదాయాన్ని పరిశీలించి కేంద్రీయ విద్యాలయ సంఘటన్ వారు సూచించిన సూచనలకు అనుగుణంగా మార్పులు చేయుటకు ప్రతిపాదనలు రూపొందించి అందజేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పనులు త్వరితగతిన పూర్తయి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం కల్లా కేంద్రీయ విద్యాలయం తరగతిలు ప్రారంభించేటట్లుగా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, విద్యాశాఖ ఇంజనీరింగ్ విభాగ అధికారి రాజగోపాల్ పాల్గొన్నారు. అనంతరం పక్కనే గల పట్టణ గురుకుల పాఠశాల (బాలురు) సందర్శించి అక్కడ విద్యార్థులతో మాట్లాడి పిల్లలకు ఏమైనా అవసరాలు ఉంటే తనకు తెలియజేయాలని స్పెషల్ ఆఫీసర్ ను ఆదేశించారు.

## భూపాలపల్లిలో పోషణ మాసం కార్యక్రమం

భూపాలపల్లి, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): రేగొండ మరియు గాంధీనగర్ భూపాలపల్లి ప్రాంతాలలో పోషణ మాసంకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రీమతి సంధ్య, సుజాత, రజిత ఆధ్వర్యంలో నిర్వహించగా, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి జి. మల్లేశ్వరి మేడం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో మాట్లాడుతూ పోషకాహార లోపం సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారకూడదు. ప్రతి అంగన్వాడీ టీచర్ తన పరిధిలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యతను వివరించాలి. ఆకుకూరలు, పప్పులు, గుడ్లు, పాలు వంటి ఆహార పదార్థాల ద్వారా లభించే ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు శరీర రక్షణకు అవసరమైనవి. వీటి గురించి ప్రతి ఇంటికి అవగాహన కల్పించి, పోషణలోపం లేని సమాజం నిర్మాణంలో అందరం భాగస్వాములం కావాలి అన్నారు. కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## 40 మంది ఇన్ పుట్ డీలర్లకు సర్టిఫికెట్ల అందజేత




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): చుంచుపల్లి రైతు వేదిక లో సోమవారం దేశీ కోర్సు పూర్తి చేసిన 40 మంది ఇన్పుట్ డీలర్లకు జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు డిప్లొమా సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన అభ్యర్థులను అభినందిస్తూ, ఇప్పటి నుండి మీరు పారా ఎక్స్టెన్షన్ ప్రొఫెషనల్స్ గా పిలవబడతారు అని అన్నారు. రైతులకు సకాలంలో సాంకేతిక సహాయం అందిస్తూ, వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులను గుణాత్మకంగా అవగాహన చేసుకొని, పంటల మార్పిడి, ఆయిల్ పామ్, మునగ సాగు, వ్యవసాయ భూములలో సేంద్రీయ కర్బనము పెంపొందించడం ద్వారా రైతులకు లాభదాయకంగా మార్పులు చేయాలి అని పేర్కొన్నారు. బి. సరిత్, ఆత్మ డిపిడి మాట్లాడుతూ రసాయనిక ఎరువులు మరియు క్రిమిసంహారక మందులను తగ్గించి సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వైపు రైతులను ప్రేరేపించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. డాక్టర్ సుధాకర్, కొత్తగూడెం %ూణాూ% మాట్లాడుతూ, యూరియా ఎరువుకు బదులుగా కొంత శాతం నానోయూరియాను వాడకాన్ని సూచించారు. జిల్లా ఎరువుల డీలర్ల ప్రెసిడెంట్ సోమసుందరం, ఇన్పుట్ డీలర్లు తమ వ్యాపారంతో పాటు వ్యవసాయ రంగంలో సాంకేతిక మార్పులను రైతులకు చేరవేసి అధిక దిగుబడుల వైపు ప్రోత్సహించాల్సిన అవసరాన్ని తెలిపారు. ఫెసిలిటేటర్ జె. డేవిడ్ జయపాల్ రావు మాట్లాడుతూ, రైతులకు వ్యవసాయం మరియు అనుబంధ శాఖలైన ఉద్యాన, పాడి పరిశ్రమలు మరియు చెరువుల పెంపకం పై అవగాహన కల్పించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉన్నట్లు తెలిపారు.

**కార్యక్రమంలో గ్రిగోల్డ్ సర్టిఫికెట్ పొందినవారు:**

భీమ్ రెడ్డి సత్యదారాయణ రెడ్డి, రాజపురంబీ

సిల్వర్ సర్టిఫికెట్ పొందినవారు: తన్నీరు రాంబాబు, గోపల్లిబీ బ్రాంగ్ సర్టిఫికెట్ పొందినవారు: పొన్నోజు ప్రేమాచారి, లేదులపల్లి. సర్టిఫికెట్ పొందిన వారిని జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబు మెడల్స్ మరియు శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, పారువుల డీలర్ల సంఘం కోశాధికారి, ప్రసాద్, ఎరువుల డీలర్ల సంఘం అధ్యక్షులు, రంజిత్ మరియు టీ.ఎన్. 2675 డీలర్లు పాల్గొన్నారు.

## సి.పి.ఆర్. తోగుండెకు రక్షణ




జనగామ జిల్లా, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): గుండెపోటు వచ్చిన వ్యక్తులను రక్షించేందుకు సి.పి.ఆర్. పై ప్రతి ఒక్కరూ శిక్షణ పొందాలని

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశపు హల్ లో జాతీయ స్థాయిలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సి.పి.ఆర్. కార్యక్రమం పై అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) బెన్ షాలోమ్ లతో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు జాతీయస్థాయిలో చేపట్టిన సి.పి.ఆర్. శిక్షణ కార్యక్రమం పై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలియజేశారు. ఆకస్మికంగా గుండె పోటు కు గురైన వారిని సి.పి.ఆర్.తో ఏ విధంగా రక్షించుకోవచ్చునో సంబంధిత శిక్షకులు జిల్లా అధికారులకు ప్రత్యక్షంగా చేసి చూపిస్తూ శిక్షణ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ సి.పి.ఆర్.పై అధికారులు, సిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు గోపి రామ్, డిఎస్ వెంకన్న ,డిఆర్డిఓ వసంత, జిల్లా వైద్య శాఖ అధికారి మల్లికార్జున్ రావు , సిపిఆర్ శిక్షకులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో జాబ్ మేళ

మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో, శ్రీనివాస నర్సరీ, మహబూబాబాద్ మరియు మారుతీ ఆగ్రోటేక్, మహబూబాబాద్ కంపెనీలో ఖాళీగా ఉన్న ఫీల్డ్ అడ్వైజరీ, గ్రూప్ లీడర్స్ పోస్టులకు 10 వ తరగతి ఉత్తీర్ణతతో 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయసు కలిగిన నిరుద్యోగ అభ్యర్థులు వారి స్వంత మండలాలలో పనిచేయుటకు అర్హత కల్గిన స్త్రీ/పురుష అభ్యర్థులకు ఉద్యోగవకాశాలను కల్పించుటకు తేది: 15.10.2025 న జిల్లా ఉపాధి కార్యాలయం లోలి జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి కల్గిన అభ్యర్థులు తేది: 15.10.2025 న ఉదయం 10.30 గం. ల నుండి మధ్యాహ్నం 2.00 గం.ల వరకు జిల్లా కలెక్టరేట్ లోని రెండవ అంతస్తు రూం.నెం. 25 లోని జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో జరుగు జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, రెజ్యూమ్ తో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని అధికారి కోరారు. మరిన్ని వివరాలకు జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో సంప్రదించి వివరాలు పొందవచ్చునని ఈ సందర్బంగా అధికారి పేర్కొన్నారు.




# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నామినేషన్ల స్వీకరణ షురూ

**ఈనెల 21 వరకు కొనసాగనున్న స్వీకరణ**

**22న పరిశీలన, 24 వరకు ఉపసంహరణకు అవకాశం**

**గెలుపుపై మూడు ప్రధాన పార్టీలు ధీమా వ్యక్తం**

హైదరాబాద్, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నోటిఫికేషన్‌ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. సోమవారం నుంచి ఈనెల 21 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని ఈసీ పేర్కొంది. ఈనెల 22న నామినేషన్ల పరిశీలన, 24వ తేదీ వరకు ఉపసంహరణకు అవకాశం ఇచ్చారు. షేక్‌పేట్ తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు స్వీకరించనున్నారు. కాగా, జూబ్లీహిల్స్‌నియోజకవర్గంలో మొత్తం 3.98లక్షల మంది ఓటర్లు ఉన్నారు. గెలుపుపై మూడు ప్రధాన పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించగా నేడో, రేపు బీజేపీ సైతం క్యాండిడేట్‌ను ఖరారు చేయనున్నది. ఈ ఉపఎన్నికను కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. సిట్టింగ్ స్థానాన్ని దక్కించుకునేందుకు గులాబీ పార్టీ ఆశపడుతుండగా ఎలాగైనా విజయం సాధించాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాలు రచిస్తున్నది. మరోవైపు గెలుపు కోసం బీజేపీ సైతం తహతహలాడుతున్నది. దీపావళి తర్వాత ప్రచారం మరింత ఊపందుకోనున్నట్లు తెలుస్తోంది. మూడు ప్రధాన పార్టీలకు చెందిన రాష్ట్ర స్థాయి ముఖ్య నేతలందరూ ఇక్కడే మోహరించనున్నారు. మాగంటి గోపీనాథ్ మృతితో ఉప ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే.

# చర్లపల్లి జైలు సంస్కరణలు దేశానికి ఆదర్శం

**కేంద్ర మంత్రి బండి సంజయ్**

**చర్లపల్లి జైలు డెవలప్‌మెంట్‌కు రూ.11.60 కోట్లు మంజూరు**

**కేంద్ర మంత్రికి పీపీటి ద్వారా వివరించిన అధికారులు**




హైదరాబాద్, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): ఖైదీల సంక్షేమంలో చర్లపల్లి జైలులో చేపడుతోన్న సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఖైదీలకు బీమా సౌకర్యం కల్పించడంతో పాటు వారి కుటుంబ సభ్యులకు వడ్డీ లేకుండా రుణ సదుపాయం కల్పించడం అభిందనీయమన్నారు. సోమవారం ఆయన చర్లపల్లి జైలును సందర్శించారు. జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రాతో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి ఘన స్వాగతం పలికారు. అనంతరం జైలు ఆవరణలో చేపట్టిన అభివృద్ధి పనులను బండి సంజయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా ఖైదీల పిల్లలను ప్రైవేట్ స్కూళ్లలో చదవిస్తూ ఫీజులను కూడా జైళ్ల శాఖ చెల్లించడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ విషయంలో జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా విజన్‌ను అభినందించకుండా ఉండలేమన్నారు. కస్టడీ–కేర్–కరక్షన్‌కు సౌమ్య మిశ్రా నిజమైన ఆచరణ రూపమిస్తున్నారని ప్రశంసించారు. ఖైదీల కోసం ఏర్పాటు చేసిన ఇండస్ట్రీలు, వారు తయారు చేస్తున్న ఉత్పత్తులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత గోశాలను సందర్శించారు. గోవులకు స్వయంగా తన చేతితో మేత తినిపించారు. ఒక లేగ ఆవుకు 'కృష్ణ' అని నామకరణం చేశారు. జైలు ఆవరణలో ఏర్పాటు చేసిన రిక్రియేషన్ క్లబ్, బంతి పూల వనాన్ని సందర్శించారు. తేనెటీగలతో తేనె ఏ విధంగా తీస్తున్నారో కళ్లారా వీక్షించారు. అనంతరం ఖైదీల కోసం జైళ్ల శాఖ చేపట్టిన సంస్కరణలను కేంద్ర మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. 25 ఏళ్ల క్రితం చర్లపల్లి జైలును నిర్మించారని నాటి నుంచి నేటి వరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లుగా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చర్లపల్లి జైలు డెవలప్‌మెంట్ కోసం ఇప్పటి వరకు రూ.11.60 కోట్లు మంజూరు చేయగా రూ. 11.30 కోట్లు ఖర్చు చేసి వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్లుగా సౌమ్య మిశ్రా పేర్కొన్నారు. సౌమ్య మిశ్రా జైళ్ల శాఖ డీజీగా బాధ్యతలు చేపట్టిన తరువాత విప్లవాత్మకంగా సంస్కరణలు చేపట్టారని బండి సంజయ్ అన్నారు. ఖైదీల కుటుంబ సభ్యులకు వీడియో లింక్ ద్వారా తాము ఉన్న ప్రాంతాల నుండే మాట్లాడే (ములాఖత్) అవకాశాన్ని కల్పించినట్లుగా పేర్కొన్నారు. ఖైదీలకు బీమా సౌకర్యాన్ని వర్తింపజేసినట్లుగా తెలిపారు. వారు చదువుకునేందుకు విస్తృత అవకాశాలు కల్పించడంతో పాటు చదవు పూర్తయ్యాక డిగ్రీలు కూడా అందజేశారని అన్నారు. ఖైదీల హెల్త్‌పై ప్రత్యేక దృష్టి సారించామని, నిష్ణాతులైన డాక్టర్లను నియమించినట్లు పేర్కొన్నారు. ప్రతి రోజు సగటున 150 మంది వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారని, ప్రతి రోగికి ప్రత్యేక హెల్త్ ప్రొఫైల్‌ను రూపొందించామని సౌమ్య మిశ్రా బండి సంజయ్‌కి తెలిపారు. ఖైదీలకు స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి ప్రత్యేక శిక్షణ ఇచ్చి వివిధ రంగాల్లో ప్రత్యేకంగా ఉపాధి కల్పిస్తున్నట్లు బండి సంజయ్ తెలిపారు. ఖైదీలు విడుదలైన తరువాత పెట్రోలు బంకుల్లో ఉద్యోగాలు కల్పిస్తూ ప్రతి నెలా రూ.18 వేల చొప్పున కనీస వేతనాలు చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా జైళ్ల శాఖ సిబ్బంది సంక్షేమం, ఆరోగ్యం, క్రీడా విషయాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. క్రీడా పోటీల్లో తెలంగాణ జైళ్ల శాఖ అధికారులు అగ్రగామిగా నిలుస్తున్నారని తెలిపారు. జైళ్ల శాఖ అందిస్తున్న సేవలు, చేస్తున్న అభివృద్ధికి గాను ప్రతిష్టాత్మకమైన స్కోడా అవార్డు కూడా చర్లపల్లి జైలుకు వచ్చిందని అన్నారు.

# తెలంగాణ జాతీయ రహదారులకు భారీ ఊరట

**5 జాతీయ రహదారులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్**

**25,661 కోట్లతో 431 కి.మీ రోడ్ల నిర్మాణం**

**40:60 నిష్పత్తిలో ఖర్చు చేయనున్న కేంద్రం, నిర్మాణ సంస్థలు**



తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో పలు జాతీయ రహదారులను నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. హ్యామ్ విధానంలో చేపట్టే జాతీయ రహదారుల జాబితాలో రాష్ట్రానికి చెందిన కొన్ని జాతీయ రహదారులకు చోటు కల్పించారు. దేశవ్యాప్తంగా పలు జాతీయ రహదారుల పనులు హ్యామ్ విధానంలో చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా 2025–26 ఆర్థిక సంవత్సరంలో రూ.25,661 కోట్ల నిధులను కేటాయించింది. ఈ నిధులతో రాష్ట్ర వ్యాప్తంగా 431 కిలోమీటర్ల మేర రహదారులను నిర్మించేందుకు అంచనాలు రూపొందించారు. హ్యామ్ విధానంలో ఎన్ హెచ్‌ఏఐ నిర్మించే రహదారులను కేంద్ర ప్రభుత్వం, నిర్మాణ సంస్థలు 40:60 నిష్పత్తిలో నిధులు ఖర్చు చేయనున్నారు.

**రాష్ట్రం నుంచి ఐదు రహదారులకు చోటు**

కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది జాతీయ స్థాయిలో 124 జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. రూ.3,45,466 కోట్లతో 6,376 కిలోమీటర్ల మేర నిర్మాణాలు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించారు. రూ.500 కోట్ల కంటే ఎక్కువ ఖర్చు చేసి చేపట్టే ఈ రహదారుల నిర్మాణాల తాత్కాలిక జాబితాలో రాష్ట్రానికి చెందిన ఐదు జాతీయ రహదారులకు చోటు దక్కింది. ఆర్మూర్–జగిత్యాల, జగిత్యాల–మంచిర్యాల్ కారిడార్‌లో భాగమైన జాతీయ రహదారిని నాలుగు లేన్లకు విస్తరించనున్నారు. అంతే కాకుండా జగిత్యాల– కరీంనగర్ మధ్యలో కూడా రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నారు. హైదరాబాద్ ట్రిపుల్ ఆర్, హైదరాబాద్–పనాజీ సెక్షన్ పరిధిలోని మహబూబ్ నగర్ నుంచి రాయచూర్ ఎన్.హెచ్–167 రహదారి పనులు చేపట్టేందుకు మొత్తం రూ.25,661 కోట్ల నిధులు మంజూరు చేశారు.

**హ్యామ్ విధానంలో నిర్మాణం.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన జాతీయ రహదారుల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు ఆమోదం తెలిపింది. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు 160 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ.15,627 కోట్ల నిధులు మంజూరు చేసింది. దీనిని జాతీయ రహదారి గా గుర్తించి ఎన్.హెచ్–161ఏఏ నెంబరును కూడా ఖరారు చేసింది.

హైదరాబాద్–పనాజీ సెక్షన్ పరిధిలోని మహబూబ్ నగర్ నుంచి రాయచూర్ ఎన్.హెచ్–167 వెళ్లే రహదారి, మహబూబ్ నగర్ నుంచి కర్ణాటక సరిహద్దులోని గుడెబల్లూర్ (రాయచూరుకు సమీపంలో) వరకు ఉన్న 80 కి.మీ డబుల్ రోడ్డును రూ.2,662 కోట్ల అంచనాలతో ఫోర్ లైన్ గా విస్తరించనున్నారు.

జగిత్యాల–మంచిర్యాల్ జాతీయ రహదారి విస్తరణ పనులకు రూ.2,550 కోట్ల వ్యయంతో 68 కిలోమీటర్ల మేరకు పనులు చేపట్టనున్నారు.

అర్మూర్–జగిత్యాల 64 కిలోమీటర్ల జాతీయ రహదారి నిర్మాణానికి రూ.2,338 కోట్లు మంజూరు చేశారు.

జగిత్యాల–కరీంనగర్ 59 కిలోమీటర్ల జాతీయ రహదారి నిర్మాణ పనులకు రూ 2,384 కోట్లు మంజూరు చేశారు.

# కుల వివక్ష వల్లే పూరన్ కుమార్ ఆత్మహత్య

**సూసైడ్ నోట్‌ను డైయింగ్ డిక్లరేషన్‌గా పరిగణించాలి :భట్టి**



తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): ఆత్మహత్య చేసుకున్న దళిత ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ కుటుంబాన్ని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరామర్శించారు. చండీగఢ్‌లో సోమవారం అధికారి పూరన్ కుమార్ నివాసంలో ఆయన సహచరి ఐఏఎస్ అధికారి అమనీత్ గిల్‌ను కుటుంబ సభ్యులను భట్టి విక్రమార్క ఓదార్చారు. ఆత్మహత్యకు దారి తీసిన పరిణామాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం పూరన్ కుమార్ కుటుంబానికి అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. అలాగే డిప్యూటీ సీఎం భట్టి, పూరన్ కుమార్ కుటుంబ సభ్యులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఫోన్‌లో మాట్లాడించారు. సీఎం రేవంత్ రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. హర్యానా చీఫ్ సెక్రటరీ అనురాగ్ రస్తోగితో భట్టి విక్రమార్క మాట్లాడి, సూసైడ్ నోట్ ఆధారంగా ఎంత పెద్ద అధికారులు ఉన్నా, వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ 'పూరన్ కుమార్ అత్యంత ప్రతిభావంతుడు, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్, ఐఐఎం అహ్మదాబాద్‌లో చదివిన మేధావి. ఉన్నతాధికారుల కుల వివక్ష, వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర ఆవేదన కలిగించే విషయం. ఆయన సూసైడ్ నోట్‌ను డైయింగ్ డిక్లరేషన్‌గా పరిగణించాలి. ఘటన జరిగి ఇన్ని రోజులు గడిచినా హర్యానా, చండీగఢ్ ప్రభుత్వాలు చర్యలు తీసుకోక పోవడం దురదృష్టకరం అని వెల్లడించారు. పూరన్ కుమార్ వృద్ధ తల్లిదండ్రులు, చిన్న పిల్లలకు రక్షణ కల్పించి, న్యాయం చేయాలని కోరారు. కుల వివక్షకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మా తెలంగాణ ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, ఝార[illegible]ండ్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ కొప్పుల రాజు, చండీగఢ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ హెచ్.ఎస్. లక్కీ, మీడియా అడ్వైజర్ భూపేంద్ర సింగ్ బూర, పర్దీప్ నర్వాల్, దీపక్ లుభానా, జస్ప్రీత్ సింగ్, రాజ్ దీప్ సిద్ధు, ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు తొలిరోజుల 10 నామినేషన్లు

మొదటి పేజీ తరువాయి

రిజిస్టర్ పార్టీల అభ్యర్థులు కాగా 8 మంది స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు. కాగా, తెలంగాణ పునర్‌నిర్మాణ సమితి తరఫున పూస శ్రీనివాస్ నామినేషన్ వేశారు. అదేవిధంగా నవతరం పార్టీ నుంచి అర్వపల్లి శ్రీనివాస రావు నామినేషన్ దాఖలు చేశారు. ఇక స్వతంత్ర అభ్యర్థులుగా సిలివేరు శ్రీకాంత్, పెసరకాయల పరీక్షిత్‌రెడ్డి, చలిక చంద్రశేఖర్, సపవత్ సుమన్, వేముల విక్రమ్‌రెడ్డి, ఇబ్రహీం ఖాన్‌తో పాటు మరో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. దీంతో తొలిరోజు నామినేషన్ల ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. అయితే, నామినేషన్ దాఖలు చేసే సమయంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి 100 మీ. వరకు ఆంక్షలు ఉంటాయని ఆర్వో సాయిరాం వెల్లడించారు. ఇక నియోజకవర్గ పరిధిలో దొంగ ఓట్లపై విచారణ కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రతిపక్షాలు చెబుతున్న 43 ఓట్లు 2023 అసెంబ్లీ ఎన్నికలు, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఉన్నాయని స్పష్టం చేవారు. ఆ 43 మంది కొత్తవాళ్లేమి కాదన్నారు. దొంగ ఓట్లు ఏమీ లేవనే విషయాన్ని ప్రాథమిక విచారణలో తేల్చామని, పూర్తి రిపోర్టు సాయంత్రం వరకు వస్తుంది జూబ్లీహిల్స్ రిటర్నింగ్ అధికారి సాయిరాం తెలిపారు.

# కాంగ్రెస్ గెలిస్తే ఇండ్ల మీదకి బుల్డోజర్లు వస్తాయ్

**హైడ్రా బంద్ కావాలంటే మాగంటి సునీతమ్మ గెలవాలి**

**మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు**



హైదరాబాద్, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ గెలిస్తే మీ ఇండ్ల మీదకి బుల్డోజర్లు వస్తాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. హైడ్రా బంద్ కావాలంటే మాగంటి సునీతమ్మ గెలవాలి, లేదంటే నేను ఇండ్లు కూలగొట్టినా నన్నే గెలిపించారు అని ఇంకా ఇండ్లు కులగొడుతాడని ఆరోపించారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని హామీలు ఇచ్చారు. బాండ్ పేపర్లు రాసి ఇచ్చారు. వంద రోజులు కాదు, 7 వందల రోజులు దాటినా అమలు చేయడం లేదన్నారు. అందుకే వారికి ఎన్నికల్లో సురుకు తగలాలని ప్రజలు కోరుతున్నట్లు చెప్పారు. పార్టీ చిత్తు చిత్తుగా ఓడితే కనువిప్పు కలుగుతుందని రాష్ట్ర ప్రజలు చూస్తున్నారని, లేకుంటే ఆరు గ్యారెంటీలు ఎగ్గొట్టినా, హామీలు అమలు చేయకపోయినా, హైడ్రా పేరిట పేదల ఇండ్లు కూల్చినా నాకే ఓటు వేశారు అని అంటారు. అని విమర్శలు గుప్పించారు. ఉద్యోగాలు రావాలన్నా, పింఛన్లు రావాలన్నా, పథకాలు అమలు కావాలన్నా, హైడ్రా ఆగాలన్నా బీఆర్ఎస్ పార్టీ గెలవాలి, మాగంటి సునీతా గెలవాలన్నారు. ఇది ఆమె గెలుపు మాత్రమే కాదు తెలంగాణ ప్రజల గెలుపు, హైడ్రా బాధితుల గెలుపు, మహాలక్ష్మి రాని అక్కా చెల్లెల్ల గెలుపు, పింఛన్లు రాని అవ్వాతాతల గెలుపు, నిరుద్యోగుల గెలుపు అని చెప్పారు. రేవంత్ ఓడినా ఆయన సీఎం పదవి పోదు, ప్రభుత్వం పోదు కానీ వారికి అర్థం కావాలి. అని ప్రజలకు సూచించారు. హిందూ, ముస్లిం అందరూ కలిసి హైదరాబాద్‌ను, తెలంగాణను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

# కంచగచ్చిబౌలి భూముల వివాదంలో 'నిజాం' ట్విస్ట్

హైదరాబాద్, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): తీవ్ర దుమారం రేపిన శేరిలింగంపల్లి మండలం కంచగచ్చిబౌలి భూముల విషయంలో మరో వివాదం తెరపైకి వచ్చింది. ఈ భూముల విషయంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, రాష్ట్ర ప్రభుత్వం మధ్య యాజమాన్య హక్కుల విషయంలో వివాదం నడుస్తుండగా తాజాగా బిగ్ ట్విస్ట్ నమోదైంది. కంచగచ్చిబౌలిలో ఉన్న 2,725 ఎకరాల 23 గుంటల భూమికి నిజమైన యజమాని 7వ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ అని ఆయన వారుసులు తాజాగా ఆరోపిస్తున్నారు. ఈ మేరకు ఆ భూములపై యాజమాన్య హక్కు తమదేనని వాదిస్తూ కంచి గచ్చిబౌలి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ విషయంలో ప్రభుత్వానికి ఇప్పటికే లీగల్ నోటీసులు జారీ చేశామని చెబుతున్నారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల్లో అనుమతులు లేకుండా చెట్లు కొట్టేసిన వ్యవహారంపై సర్వోన్నత న్యాయస్థానం సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ భూముల్లో పర్యావరణ పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి గతంలో సుప్రీంకోర్టు ఆదేశించింది.

సంపాదకీయం



# ప్రైవేట్ రంగానికి దోచిపెట్టడమెందుకు?

ఆరోగ్యశ్రీ పేరుతో వేలకోట్లు తగులబెడుతున్న ప్రభుత్వాలు, ప్రజా వైద్యరంగాన్ని పటిష్టం చేసే ఆలోచనలు చేయడం లేదు. వైఎస్ హయంలో ఉమ్మడి ఎపిలో మొదలైన ఈ పథకం ద్వారా ప్రైవేట్ ఆస్పత్రులు బాగుపడుతున్నాయి. ఈ పథకం కింద పెట్టే ఖర్చుతో జిల్లాకో పది ఆస్పత్రులను నిర్మించవచ్చు. కానీ ప్రైవేట్ మాఫియా గుప్పిట్లో ఉన్న ప్రభుత్వాలు ఈ పథకం కోసం తగలేస్తున్నారు. ఫీజు రియింబర్స్‌మెంట్ కూడా ఇలాంటిదే. ఈ రెండు పథకాలు రాష్ట్రాల ఖజానాను కొల్లగొడుతున్నాయి. ఇకపోతే ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ కింద వైద్యాన్ని సెకండ్ గ్రేడ్ సిటిజన్ల కింద అందిస్తున్నారు. ఆస్పత్రులకు వెళ్లిన పేషెంట్లకు గౌరవప్రదమైన వైద్యం అందడం లేదు. ఈ పథకం కింద వచ్చే వారికి బిల్లులో మదింపు చేసి ఎక్కువ చూపుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే వీరిని నాసిరకం మనుషులుగా ట్రీట్ చేస్తున్నారు. ప్రత్యేక వార్డులు, ప్రత్యేకంగా ట్రీట్‌మెంట్ ఇస్తున్నారు. దీనిపై ఎవ్వరు కూడా అడగడం లేదు. డబ్బులు తీసుకోవడంలో ఏ మాత్రం తగ్గని ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యాలు, వైద్య చికిత్సలో మాత్రం డబ్బులున్న వారికి ఓ రకంగా, ఆరోగ్యశ్రీ కింద వచ్చే పేషెంట్‌లను మరోరకంగా ట్రీట్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రాల్లో వైద్యరంగాన్ని బలోపేతం చేయాల్సింది. జనాభాకు తగ్గట్లుగా ఆస్పత్రులను నిర్మించి, ఆరోగ్యశ్రీ భారాన్ని తగ్గించాల్సిన అసవరం ఉంది. ఈ డబ్బులతో వందలాది ఆస్పత్రుల నిర్మాణం చేయవచ్చు. ఇకపోతే తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను త్వరగా పూర్తి చేయాలి. ప్రైవేట్‌ను మంచి ఆస్పత్రులను అభివృద్ధి చేయాలి. ఎపిలో పిపిపి కింద ఆస్పత్రుల నిర్మాణం చేపట్టడం మంచి పరిణామం. వైద్య కళాశాలలను, ఆస్పత్రులను ఇదే తరహా అభివృద్ధి చేయాల్సిందే. దీనిపై నిజాలు తెలియకుండా విపక్ష వైసిపి నేతలు, దాని అధినేత జగన్ చేస్తున్న విమర్శల్లో అర్థం లేదు. సంక్షేమం పేరిట దుబారా ఖర్చు చేస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విద్యా,వైద్యరంగాలను బలోపేతం చేసేందుకు అధిక నిధులను వెచ్చించాలి.. బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వాలు భారీగా ఖర్చు చేస్తున్నప్పటికీ ప్రజలు ప్రైవేటు రంగం వైపే ఆకర్షితులవుతున్నారు. దీనిని కూడా ప్రభుత్వాలు అధ్యయనం చేయాలి. ప్రైవేటు రంగంలోని ఆస్పత్రుల్లో వైద్యంపైనే ప్రజలు మక్కువ పడుతున్నారు. గాంధీ, ఉస్మానియా, వరంగల్ ఎంజిఎం లాంటి ఆస్పత్రలకు వెళ్లాలనుకోవడం లేదు. గుంటూరు, విజయవాడ, తిరుపతిల్లో కూడా ఇలాంటి దుస్థితి ఉంది. ఈ ఆస్పత్రులను ముందుగా బలోపేతం చేయాలి. ప్రవైట్ ఆస్పత్రలుకు పోటీగా అన్నిరకాల వైద్యసేవలు, వైద్య సర్వీసులను అందుబాటులోకి తీసుకుని రావాలి. ప్రైవేట్ గుత్తాధిపత్యానికి తావు లేకుండా చేయగలిగితే పోటీతత్వం వల్ల ప్రజలకు మేలే జరుగుతుంది. విద్యా రంగంలో కూడా పోటీతత్వం పెరిగింది. తమ పిల్లలను పేరొందిన ప్రైవేటు విద్యా సంస్థల్లో చేర్చడానికే ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు బడుగు బలహీన వర్గాల పిల్లలకే పరిమితం అవుతున్నాయి. నిజానికి ప్రైవేటు రంగంలోని పాఠశాలల్లో ఇరుకు గదుల్లో చదువు చెబుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు విశాలమైన క్రీడా మైదానాలు కూడా ఉన్నా ఆసక్తి కనిపించడం లేదు. అధిక జీతాలతో ఉపాధ్యాయులను నియమిస్తున్నా..కూడా ఫలితం కానరావడం లేదు. ఈ క్రమంలో ప్రైవేట్‌లో చదివే విద్యార్థులకు ఇంజనీరింగ్‌లో ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వడం న్యాయనం కాదు. దీనిపై ప్రభుత్వాలు ఆలోచనలు చేయాలి. విద్య, వైద్య రంగాలపై వేల కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ ఫలితం మాత్రం అంతంత మాత్రంగానే ఉంటోంది. అంటే సక్రమంగా నిధుల వెచ్చింపు జరగడం లేదని గుర్తించాలి. అరకొర సౌకర్యాలే ఉన్నప్పటికీ ప్రైవేటు విద్యా సంస్థల వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారు. మెరుగైన విద్య, వైద్యం ఇతర సౌకర్యాల కోసం ప్రభుత్వాలు తమ ప్రాధాన్యం పెంచాలి. విద్య, వైద్య రంగాలలో కూడా ప్రభుత్వ సంస్థలు ప్రైవేటు రంగంతో పోటీ పడేలా చేయాలి. ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం పోతోందనడానికి ప్రైవేట్ పోటీ పెరగడమే. ప్రభుత్వ రంగంలో ఆస్పత్రులను తీర్చిదిద్దితే ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు అవసరం ఉండదు. ప్రభుత్వ విద్యా,వైద్యరంగంలో జవాబుదారీతనం కూడా తీసుకుని రావాలి. వీటిపై అజమాయిషీ కూడా పెంచాలి. అరకొర సౌకర్యాలు ఉన్న ప్రైవేటు ఆస్పత్రులు కూడా బాగానే నడుస్తున్నాయి. అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆస్పత్రులు ప్రజల్లో విశ్వాసం కల్పించలేకపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం సిబ్బందిలో జవాబుదారీతనం లేకపోవడమే. ఆస్పత్రులైనా, కళాశాలలైనా నిపుణులైన ఫ్యాకల్టీ ఉన్నప్పుడే వాటిపై ప్రజలకు నమ్మకం కలుగుతుంది. పేరొందిన డాక్టర్లతోనే వైద్యం చేయించుకోవాలని ఎవరైనా కోరుకుంటారు. అలానే సరైన ఫ్యాకల్టీ ఉన్న వైద్య కళాశాలల్లో చేరడానికే విద్యార్థులు ఆసక్తి చూపుతారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకువచ్చిన ఫీజుల చెల్లింపు పథకం ఫలితంగా ఇంజనీరింగ్ కళాశాలలు పుట్టగొడుగుల్లా ఏర్పడ్డాయి. ఫలితంగా రెండు రకాలుగా నష్టం జరిగింది. ఇంజనీరింగ్ విద్య నాణ్యత దెబ్బతింది. ఆయా కళాశాలలు మూతపడ్డాయి. నాణ్యతలేని ఇంజనీరింగ్ విద్యను అభ్యసించిన వేల, లక్షల మంది ఇంజనీరింగ్ పట్టభద్రులు నిరుద్యోగులుగా మన కళ్ల ముందే కనిపిస్తున్నారు. ఇంజనీరింగ్ విద్యతో పోలిస్తే వైద్య విద్యలో ఫ్యాకల్టీ ప్రాధాన్యం అధికంగా ఉంటుంది. ఇదే విషయాన్ని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి పదేపదే చెబుతున్నారు. దీనిని సాకారం చేయాల్సి ఉంది. తెలుగునాట ఇద్దరు సిఎంలు కూడా ఈ రెండు రంగాలను పట్టాలకెక్కించాల్సిందే. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్‌లతో పనిలేకుండా చేయగలగాలి. అప్పుడే రాష్ట్రాలు పురోగమిస్తాయి.

# యుద్ధవిరమణ వేళ ఇజ్రాయిల్‌లో ట్రంప్ పర్యటన

- పార్లమెంటులో ప్రసంగం.. ఎంపిల స్వాగతం
- ప్రధాని నెతన్యాహుకు ట్రంప్ అభినందనలు
- అమెరికా అండ ఉంటుందని హామీ



**టెల్అవీవ్,అక్టోబర్13 :** హమాస్‌తో యుద్ధ విరమణను స్వాగతిస్తూ, ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహును అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రశంసించారు. థాంక్యూ వెరీమచ్ బీబీ, గొప్పపని చేశావని ప్రధాని బెంజమిన్ నెతన్యాహును పొగిడారు. రెండేళ్లుగా తమ చెరలో ఉన్న బందీలను హమాస్ విడిచిపెట్టిన తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ దేశ చట్టసభలో మాట్లాడుతూ.. మధ్యప్రాచ్యంలో సరికొత్త చరిత్ర ఉదయిస్తోంది. ఈ పవిత్ర భూమిలో శాంతి వీచికలు వీస్తుండగా ఆకాశం నిర్మలంగా మారింది. తుపాకులు మూగబోయాయి. ప్రస్తుతం అమెరికాలో ఉన్న స్వర్ణయుగం ఇజ్రాయెల్‌లో ప్రారంభమైంది. బందీలు తిరిగివచ్చారు. ఈ మాట చెప్పడం ఎంతో బాగుంది. కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి మేం సమయాన్ని వృథా చేస్తున్నామని చాలామంది అన్నారు. కానీ మేం సాధించాం అని ట్రంప్ అన్నారు. రెండో ప్రపంచయుద్ధంలో యూదులపై నాజీలు సాగించిన నరమేధం హోలోకాస్ట్ తర్వాత యూదులపై జరిగిన అత్యంత దారుణంగా అక్టోబర్ 7 దాడులను అభివర్ణించారు. అమెరికా ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని బాధిత కుటుంబాలను ఉద్దేశించి పేర్కొన్నారు. అలాగే మధ్యప్రాచ్యంలో అమెరికా ప్రత్యేక రాయబారిగా ఉన్న స్టీవ్ విట్కాఫ్, తన అల్లుడు, సలహాదారుడు జేర్డ్ కుష్నర్‌ను ఈ సందర్భంగా కొనియాడారు. ఇజ్రాయెల్–హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంలో వీరు కీలకపాత్ర పోషించారు. అయితే ట్రంప్ మాట్లాడుతోన్న సమయంలో కొందరు ఎంపీలు నిరసన వ్యక్తంచేశారు. మారణహోమం అంటూ నినాదాలు చేశారు. దాంతో వారిని చట్టసభ నుంచి బయటకు పంపివేశారు. ఈ నిరసనలపై ట్రంప్‌నకు స్పీకర్ క్షమాపణలు చెప్పారు. ఈ వ్యవహారమంతా గమనించిన ట్రంప్.. సమర్థవంతంగా పనిచేశారని చమత్కరించారు. దాంతో సభ్యులంతా చిరునవ్వులు చిందించారు. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో కలిసి జెరూసలెంలోని చట్టసభకు వెళ్లారు. అక్కడ ఇజ్రాయెల్ చట్టసభ్యులు అగ్రరాజ్య అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికారు. కాల్పులు ఒప్పందం చేసినందుకు గానూ.. రెండున్నర నిమిషాలు పాటు లేచి నిలబడి కరతాళధ్వనులతో కృతజ్ఞతలు తెలియజేశారు. ఇజ్రాయెల్‌కు అమెరికా ఎప్పుడూ తోడుగా ఉంటుందని హామీనిచ్చారు. ఈ సమయంలో ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో కాస్త గందరగోళం నెలకొంది. ట్రంప్ మాట్లాడుతున్న సమయంలో పాలస్తీనా–ఇజ్రాయెల్ జాయింట్ పొలిటికల్ పార్టీకి చెందిన ఎంపీ ప్లకార్డు ప్రదర్శించారు. 'పాలస్తీనాను గుర్తించాలి' అంటూ నినాదాలు చేశారు.

# రాహుల్ ఓట్ చోరీ వ్యాఖ్యలపై విచారణ

- పిల్‌ను తిరస్కరించిన సుప్రీం ధర్మాసనం
- ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాలని ఆదేశం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 13:** రాహుల్ చేసిన ఓట్ చోరీ వ్యాఖ్యలపై సిట్ విచారణ కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. రాహుల్ ఆరోపణలపై విచారణకు మాజీ జడ్జి సారథ్యంలో ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు సోమవారంనాడు తోసిపుచ్చింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం పిల్‌ను విచారించేందుకు నిరాకరించింది. ఈ అంశంపై ఎన్నికల కమిషన్ ను ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది. తాను ఫిర్యాదు చేసినప్పటికీ ఎన్నికల సంఘం ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని పిటిషనర్ అత్యున్నత న్యాయస్థానానికి తెలియజేశారు. దీనిపై కోర్టు స్పందిస్తూ.. రాజకీయ అంశాలకు కోర్టులను వేదిక చేసుకోవద్దని.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలని తేల్చి చెప్పింది. భాజపా, ఎన్నికల సంఘం కలిసి దేశంలో ఓట్ల చోరీకి పాల్పడుతున్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ ఆరోపిస్తున్నారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ విమర్శించారు. ప్రధానమంత్రి కూడా ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని ఆరోపించారు. కొందరు పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలిగించేందుకు ప్రజల ఓటు హక్కును దొంగిలించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఘాటు విమర్శలు చేశారు. త్వరలో బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదేవిధంగా ఓట్లు దొంగలించడానికి కుట్ర పన్నుతున్నారన్నారు. మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాల్లో ఓట్లు చోరీ చేయడంలో ఎన్డీయే ప్రభుత్వం విజయవంతమైందని.. బిహార్‌లో మాత్రం భాజపా, ఈసీని ఒక్క ఓటు కూడా చోరీ చేయనివ్వబోమని వ్యాఖ్యానించారు. కాగా రాహుల్ చేసిన ఆరోపణలు భాజపా నేతలు, ఎన్నికల కమిషన్ అధికారులు ఖండించారు. తాజాగా దీనిపై పిల్ వేయగా సుప్రీం తిరస్కరించింది. ఎన్నికల జాబితాలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయంటూ లోక్‌సభలో కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవల పలు సందర్భాల్లో ఆరోపించారు. బెంగళూరు సెంట్రల్, ఇతర నియోజకవర్గాల్లో ఎన్నికల జాబితా అవకతవకలపై ఆగస్టు 7న రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఉటంకిస్తూ న్యాయవాది, కాంగ్రెస్ సభ్యుడు రోహిత్ పాండే ఈ పిటిషన్ వేశారు. ఎన్నికల జాబితా సన్నాహకాలు, నిర్వహణ, పబ్లికేషన్ విషయాల్లో ఈసీ పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించేందుకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోర్టును ఆయన కోరారు. అర్థవంతమైన వెరిఫికేషన్, ఆడిట్, పబ్లిక్ స్క్రూటినీకి వీలుగా మెషీన్–రీడబుల్ ఫార్మెట్‌లో ఎన్నికల జాబితాను పబ్లిష్ చేయాలని కూడా కోరారు.

# మెడికోపై అత్యాచార ఘటన

## మహిళా సీఎం ఇలాగే మాట్లాడుతారా
## సీఎం మమత వ్యాఖ్యలపై మండిపాటు
## ఒడిషా మహిళా కమిషన్ ఆగ్రహం




**భువనేశ్వర్, అక్టోబర్ 13:** ఒడిషా వైద్యవిద్యార్థినిపై బెంగాల్లో అత్యాచార ఘటనపై సిఎం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలపై మహిళలు, మహిళా సంఘాలు మండిపడుతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో ఒడిశాకు చెందిన వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచార ఘటన అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. దీనిపై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఆ బాధ ఆమెకు ఏం అర్థమవుతోందని ఒడిశాకు చెందిన మహిళా నేతలు మండిపడ్డారు.మహిళల భద్రతకు భరోసా ఇవ్వకుండా.. రాత్రి బయటకు వెళ్లొదంటూ మమత చేసిన వ్యాఖ్యలు సరికాదని ఒడిశా మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ శోభ్నా మోహంతీ విమర్శించారు. దీదీగా పేరుపొందిన ఒక మహిళా నేత ఇలాంటి వ్యాఖ్యలు చేయడం షాక్‌కు గురిచేసిందన్నారు. బెంగాల్ లోని మహిళలకు ఇది అవమానం అని ఒడిశా డిప్యూటీ సీఎం ప్రవతి పరిదా తీవ్రంగా స్పందించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోకుండా.. లింగ ఆధారిత అసమానత్వాన్ని తీసుకువస్తూ, బాలికల హక్కులు ప్రశ్నించడం ఏమాత్రం సరికాదన్నారు. ఆ విద్యార్థినిపై ఎలాంటి కనికరం లేకపోతే.. ఆ విషయాన్ని ఒడిశా ప్రభుత్వానికి రాతపూర్వకంగా తెలియ జేయండని అసహనం వ్యక్తంచేశారు. బాధితురాలు ప్రైవేటు మెడికల్ కాలేజీలో చదువుతోంది. అర్ధరాత్రి 12.30కి అమ్మాయి బయటకు ఎలా వచ్చింది? నాకు తెలిసినంతవరకు ఈ ఘటన అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. ఆ సమయంలో ఏం జరిగిందో నాకు పూర్తిగా తెలియదు. దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది. తీవ్ర దిగ్భ్రాంతి కలిగించే ఘటన. ఇటువంటి వాటిని తమ ప్రభుత్వం సహించదు. దోషులను కఠినంగా శిక్షిస్తాం అని మమత వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆమె బయటకు వెళ్లింది రాత్రి ఎనిమిది గంటలకు అని భాజపా నేత అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఒడిశా లోని బాలేశ్వర్ జిల్లాకు చెందిన యువతి(23) పశ్చిమబెంగాల్ దుర్గాపుర్‌లోని ఓ ప్రైవేటు వైద్యకళాశాలలో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. శుక్రవారం రాత్రి ఆమె ఫ్రెండ్‌తో కలిసి బయటకు వెళ్లగా, పలువురు దుండగులు వారిని వెంబడించారు. ఆ ఫ్రెండ్‌ను తరిమేసి.. ఆ విద్యార్థినిని సమీప అడవిలోకి తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని పోలీసులు వెల్లడించారు. ఈ వ్యవహారంలో తాజాగా నాలుగో నిందితుడిని అరెస్టు చేసినట్లు చెప్పారు. దీనిపై బెంగాల్లోనూ నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. గతంలోనూ ఓ మెడికోపై అత్‌ఆచారం చేసి హతమార్చారు.




# సీబీఐ విచారణకు కరూర్ ఘటన

## జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో త్రిసభ్య కమిటీ ఏర్పాటుకు సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 13:** టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ ఇటీవల కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీ ఘటనపై సుప్రీం కోర్టు సిబిఐ విచారణకు ఆదేశించింది. ఈ ఘటనలో కనీసం 41మంది దుర్మరణం చెందారు. తమిళనాట ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తునకు సుప్రీంకోర్టు ఆదేశించింది. సీబీఐ దర్యాప్తునకు మద్రాసు హైకోర్టు నిరాకరించడంతో పిటిషనర్లు సుప్రీంను ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. దర్యాప్తుపై పర్యవేక్షణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటుచేసినట్లు తెలిపింది. కరూర్ తొక్కిసలాట నేపథ్యంలో పౌరుల ప్రాథమిక హక్కులపై జస్టిస్ జె.కె.మహేశ్వరి, ఎన్.వి.అంజరియాలతో కూడిన ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటన దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొంది. దీనిపై అన్ని పార్టీలు వ్యక్తంచేస్తున్న అనుమానాలు తొలగాలంటే సమగ్ర దర్యాప్తు అవసరమని.. అందువల్లే ఈ కేసును సీబీఐకి బదిలీ చేస్తున్నట్లు వెల్లడించింది. ప్రతినెలా కేసు పురోగతిని కోర్టుకు సమర్పించాలని సీబీఐని ఆదేశించింది.

# బందీలను విడిచి పెట్టిన హమాస్

## తొలివిడతలో ఏడుగురిని రెడ్‌క్రాస్‌కు అప్పగింత

**న్యూఢిల్లీ, అక్టోబర్ 13:** గాజా శాంతి ఒప్పందం ప్రక్రియ మొదలయ్యింది. బందీల విడుదలను ప్రారంభించాయి. ఈ క్రమంలో దాదాపు రెండేళ్లుగా హమాస్ చెరలో బందీలుగా ఉన్న వారికి సోమవారం విముక్తి లభించింది. తొలి దశలో భాగంగా ఏడుగురు బందీలను రెడ్‌క్రాస్‌కు హమాస్ అప్పగించింది. ఖాన్ యూనిస్ నుంచి వారిని తీసుకుని రెడ్‌క్రాస్ వాహనశ్రేణి ఇజ్రాయెల్‌కు బయల్దేరింది. బందీలు విడుదల వడంతో వారి కుటుంబసభ్యులు, శ్రేయాభిలాషుల్లో సంతోషం నెలకొంది. మిగతా బందీలను కూడా హమాస్ విడిచిపెట్టనుంది. ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్ కూడా పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల శాంతి ప్రణాళిక తొలిదశలో భాగంగా ఇజ్రాయెల్, హమాస్ ఇటీవల కాల్పుల విరమణకు అంగీకరించిన సంగతి తెలిసిందే. శుక్రవారం నుంచే ఈ ఒప్పందం అమల్లోకి రాగా.. బందీల విడుదల నేడు ప్రారంభమైంది. ఒప్పందం కింద తమ వద్ద ఉన్న 48 మంది బందీలను హమాస్ విడిచిపెట్టనుంది. అయితే, ఇందులో 20 మందే సజీవంగా ఉన్నారు. వీరిని గాజాలోని మూడు ప్రాంతాల్లో హమాస్ విడుదల చేయనుంది. ఇందుకు ప్రతిగా 2వేల మందికి పైగా పాలస్తీనా ఖైదీలను విడుదల చేసేందుకు ఇజ్రాయెల్ అంగీకరించింది. ఈ విడుదల కార్యక్రమం ముగిసిన తర్వాత ట్రంప్ శాంతి ప్రణాళికలో రెండో దశపై చర్చలు ప్రారంభమవుతాయి. ఇందులో హమాస్ ఆయుధాలను త్యజించడం.. గాజా నుంచి ఇజ్రాయెల్ దళాల ఉపసంహరణ ప్రధాన అంశాలు. ఈ చర్చలకు అమెరికా, ఈజిప్టు, ఖతార్ మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్నారు.



# కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించనున్నాడా!?

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2008లో ప్రారంభమైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు గత 18 సీజన్లుగా ఆడుతున్న ఆటగాళ్లను తీసుకుంటే, ప్రస్తుతం ఎంఎస్ ధోని, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మాత్రమే మిగిలి ఉన్నారు. 44 ఏళ్ల ధోని గత సీజన్‌లో CSK జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. అతను అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయి 5 సంవత్సరాలు అయింది. కానీ, గత 5 ఐపీఎల్ సీజన్లలో ధోనీ ఆడుతూనే ఉన్నాడు. రాబోయే 19వ సీజన్‌లోనూ ధోనీ ఆడతారని సిగ్నల్ ఇచ్చారు. అయితే అతను కెప్టెన్‌గా ఉంటాడా.. లేదా వికెట్ కీపర్‌గా కొనసాగుతాడా? అనేది తెలియాల్సి ఉంది. అతని కెప్టెన్సీలో ఇప్పటి వరకు 5 ఐపీఎల్ ట్రోఫీలు నెగ్గింది చెన్నై సూపర్ కింగ్స్ జట్టు. ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ గత రెండు సంవత్సరాలుగా జట్టుకు ప్రభావవంతమైన ఆటగాడిగా ఉన్నాడు. అతను ఓపెనింగ్ స్లాట్‌లో స్థిరమైన ఆటగాడు. అదే సమయంలో, రాబోయే 2026 సీజన్ రోహిత్ శర్మ భవిష్యత్తును నిర్ణయించే సిరీస్ అవుతుంది. ప్రస్తుతం అతని వయస్సు 38 సంవత్సరాలు. అతని కెప్టెన్సీలోనూ ముంబయి జట్టు 5 ట్రోఫీలను గెలుచుకుంది. మరోవైపు, విరాట్ కోహ్లీ 2022 నుండి అంటే గత 4 సీజన్లలో ఓపెనర్‌గా ఉన్నాడు. విరాట్ కోహ్లీ గత ఏడాది తన తొలి ఐపీఎల్ ట్రోఫీని కూడా ముద్దాడాడు. ట్రోఫీ గెలిచిన తర్వాత ఏడ్చిన విరాట్ కోహ్లీ.. ఇంకా చాలా ఏళ్లు ఆట కొనసాగించాలని భావించాడు. ఈ పరిస్థితిలో 2026కి ముందు విరాట్ కోహ్లీ ఆర్సీబీతో తన కాంట్రాక్ట్‌ను పొడిగించలేదని వార్తలు వినిపిస్తున్నాయి. దీని అర్థం అతను ఆర్సీబీతో ఎక్కువ కాలం ప్రయాణించకూడదని అనుకుంటున్నారట. త్వరలోనే విరాట్ కోహ్లీ అన్నీ ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. ఓ క్రికెట్ విశ్లేషకులు తన వ్యక్తిగత సోషల్ మీడియాలో ఇదే అనుమానాన్ని వ్యక్తం చేశారు. తాజాగా వచ్చిన సమాచారం మేరకు 2026కు సంబంధించి విరాట్ కోహ్లీ బ్రాండ్ ఒప్పందాన్ని కొనసాగించడం లేదని తెలుస్తోంది. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ లేకుండానే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు రాబోయే ఐపీఎల్‌కు సిద్ధమవుతుందని ప్రచారం జోరుగా జరుగుతోంది. అలాగే, గత సీజన్‌లో కెప్టెన్సీని విరాట్ కోహ్లీకి ఇస్తామని మేనేజ్‌మెంట్ చెప్పిన క్రమంలో అందుకు దాన్ని తిరస్కరించినట్లు సమాచారం. కొత్త కెప్టెన్‌గా రజత్ పటిదార్‌ను ఎంపిక చేయమని సలహా ఇచ్చినట్లు తెలుస్తోంది. 2024లో భారత జట్టు ఐసీసీ టీ20 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత విరాట్ కోహ్లీ టీ20ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. అదే విధంగా ఈ ఏడాది టెస్టు క్రికెట్‌కు కూడా తాను రిటైర్మెంట్ ప్రకటించారు విరాట్ కోహ్లీ. దీని అర్థం విరాట్ కోహ్లీ వన్డేలు.. ఐపీఎల్‌లో మాత్రమే ఆడతాడని. 2027 ఐసీసీ ప్రపంచ కప్ వరకు విరాట్ కోహ్లీ ఆడటం కూడా సందేహమే. అలాంటప్పుడు, విరాట్ కోహ్లీ వన్డేలు ఆడే వరకు ఐపీఎల్‌లో ఆడతాడు. అతను దాని నుండి రిటైర్ అయితే, అతను ఐపీఎల్ నుండి కూడా రిటైర్ అయ్యే అవకాశం ఉంది. 2027లో విరాట్ కోహ్లీ ఐపీఎల్ నుంచి రిటైర్ అయ్యే అవకాశం ఉంది. 2028 ఐపీఎల్ సీజన్ కు ముందు మెగా వేలం జరగనుంది కాబట్టి, ఆ సమయంలో విరాట్ కోహ్లీ తన రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉంది. అందువల్ల, విరాట్ కోహ్లీ 2026, 2027 ఐపీఎల్ సీజన్లలో ఆడతాడని ఆశించవచ్చు.

# గెలుపు ముంగిట టీమిండియా!

**సరికొత్త హిస్టరీ లిఖించనున్న గిల్ సేన**

**విజయానికి మరో 58 పరుగుల దూరం**

**వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్‌లో 390 ఆలౌట్**

**వికెట్ల వేటలో చెమటోడ్చిన భారత బౌలర్లు..**




వెస్టిండీస్‌తో రెండో టెస్ట్‌లో టీమిండియా విజయం ముంగిట నిలిచింది. 121 పరుగుల లక్ష్యఛేధన కోసం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 18 ఓవర్లలో వికెట్ నష్టానికి 63 పరుగులు చేసింది. విజయానికి మరో 58 పరుగుల దూరంలో నిలిచింది. క్రీజులో కేఎల్ రాహుల్(25 బ్యాటింగ్)తో పాటు సాయి సుదర్శన్(30 బ్యాటింగ్) ఉన్నాడు. దూకుడుగా ఆడే క్రమంలో వారికన్ బౌలింగ్‌లో యశస్వి జైస్వాల్(8) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. అంతకుముందు 173/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్‌లో 390 పరుగులకు ఆలౌటైంది. జాన్ కాంప్‌బెల్(199 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్స్‌లతో 115), షైహోప్(214 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్స్‌లతో 103) సెంచరీలతో చెలరేగగా.. జస్టిన్ గ్రీవ్స్(85 బంతుల్లో 3 ఫోర్లతో 50 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించాడు. జైడెన్స్ సీల్స్(32)తో కలిసి జస్టిన్ గ్రీవ్స్ ఆఖరి వికెట్‌కు 79 పరుగులు జోడించాడు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా(3/44), కుల్దీప్ యాదవ్(3/104) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్(2/43) రెండు వికెట్లు పడగొట్టాడు. రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌కు చెరో వికెట్ దక్కింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 518/5 భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేయగా.. వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 248 పరుగులకు ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే. వెస్టిండీస్‌ను ఆలౌట్ చేసేందుకు భారత బౌలర్లు చెమటోడ్చారు. ముఖ్యంగా జాన్ కాంప్‌బెల్, షైహోప్ జోడీని విడదీసేందుకు తీవ్రంగా ఇబ్బంది పడ్డాడు. తొలి ఇన్నింగ్స్‌లో 81.5 ఓవర్లు బౌలింగ్ చేసిన భారత బౌలర్లు తీవ్రంగా అలసిపోయారు. పిచ్ కూడా పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలంగా మారడం విండీస్‌కు కలిసొచ్చింది. కాంప్‌బెల్ కెరీర్‌లో తొలి సెంచరీ సాధించాడు. సెంచరీ అనంతరం కాంప్‌బెల్‌ను జడేజా వికెట్ల ముందు బోల్తా కొట్టించడంతో వెస్టిండీస్ 252/3 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో షైహోప్ 204 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతన్ని మహమ్మద్ సిరాజ్ క్లీన్ బౌల్డ్ చేయడంతో విండీస్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. రోస్టన్ చేజ్(40), టెవిన్ ఇమ్లాచ్(12), ఖారీ పీర్రె(0)లను కుల్దీప్ యాదవ్ ఔట్ చేయగా.. జోమెల్ వార్రికన్(3), అండర్సన్ ఫిలిప్(2)లను బుమ్రా పెవిలియన్ చేర్చాడు. ఈ పరిస్థితుల్లో జైడెన్ సీల్స్‌తో కలిసి జస్టిన్ గ్రీవ్స్ పోరాడాడు. దాంతో విండీస్ 361/9 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లోనూ ఈ జోడీ సాధికారికంగా ఆడింది. ముఖ్యంగా జస్టిన్ గ్రీవ్.. భారత బౌలర్ల సహనాన్ని పరీక్షించాడు. జైడెన్ సీల్స్‌ను బుమ్రా ఔట్ చేయడంతో వెస్టిండీస్ పోరాటం ముగిసింది.

## తెగ కష్టపడ్డ టీమిండియా బౌలర్లు



మూడు రోజుల్లో ముగిసిపోతుందని అనుకున్న రెండో టెస్టుని నాలుగో రోజు దాకా తీసుకొచ్చింది వెస్టిండీస్.. ఇన్నింగ్స్ ఓటమి నుంచి తప్పించుకోవడమే కష్టమనుకుంటే.. ఏకంగా 121 పరుగుల లక్ష్యాన్ని భారత్ ముందు ఉంచింది. 311 పరుగుల వద్ద 9వ వికెట్ పడితే ఆఖరి వికెట్ తీసేందుకు 22 ఓవర్లు పాటు ఆపసోపాలు పడింది భారత జట్టు.. జాన్ కాంపెల్, షై హొూప్ సెంచరీలకు తోడు జస్టన్ గ్రీవ్స్, జేడన్ సీల్స్ ఆఖరి వికెట్‌కి జోడించిన 79 పరుగుల భాగస్వామ్యం కారణంగా రెండో ఇన్నింగ్స్‌లో 118.5 ఓవర్లు బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ జట్టు, 390 పరుగులకి ఆలౌట్ అయ్యింది.. తొలి ఇన్నింగ్స్ భారత జట్టు 518/5 పరుగులు చేయగా వెస్టిండీస్ 248 పరుగులకి ఆలౌట్ అయ్యింది. 270 పరుగులు వెనకబడిన వెస్టిండీస్, నాలుగో ఇన్నింగ్స్‌లో భారత్ ముందు 121 పరుగుల టార్గెట్ పెట్టింది.. వెస్టిండీస్ కెప్టెన్ రోస్టన్ ఛేజ్ 40 పరుగులతో రాణించాడు. భారత బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 2 వికెట్లు తీయగా కుల్దీప్ యాదవ్, జస్ప్రిత్ బుమ్రా మూడేసి వికెట్లు తీశాడు. 33 ఓవర్లు బౌలింగ్ చేసిన రవీంద్ర జడేజా ఒకే వికెట్ పడగొట్టాడు. వాషింగ్టన్ సుందర్‌కి ఓ వికెట్ దక్కాయి..భారత జట్టు ఈ ఏడాది టెస్టుల్లో 10 సెంచరీలు అప్పగించింది. గత ఏడాది కూడా భారత్‌పై ప్రత్యర్థి బ్యాటర్లు 10 సెంచరీలు చేశారు. అయితే విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో ఆడిన 8 ఏళ్లలో భారత జట్టు... ఏ ఏడాది కూడా టెస్టుల్లో 10, అంతకంటే ఎక్కువ సెంచరీలు ఇచ్చింది లేదు.. వెస్టిండీస్ జట్టు, నేపాల్ చేతుల్లో టీ20 సిరీస్ ఓడి, ఇండియాలో అడుగుపెట్టింది. అలాంటి టీమ్‌పైన 10వ వికెట్ తీసేందుకు జస్ప్రిత్ బుమ్రా, జడేజా, సిరాజ్ వంటి స్టార్లు, సీనియర్ బౌలర్లు ఉన్న టీమ్.. తెగ కష్టపడడం చూసి టీమిండియా ఫ్యాన్స్ షాక్ అయ్యారు. వెస్టిండీస్‌పైనే ఇలా ఉంటే, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ వంటి టీమ్స్‌తో మ్యాచుల సమయంలో పరిస్థితి ఏంటని? ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

## కొంపముంచిన గంభీర్ అనాలోచిత నిర్ణయం!



వెస్టిండీస్‌తో న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తప్పుడు నిర్ణయం తీసుకున్నాడా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో 248 పరుగులకు ఆలౌట్ అయిన వెస్టిండీస్‌ను ఫాలో ఆన్ ఆడించడం సరైన నిర్ణయం కాదని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తొలి ఇన్నింగ్స్ తరహాలో రెండో ఇన్నింగ్స్‌లోనూ విండీస్‌ను ఆలౌట్ చేసి ఇన్నింగ్స్ తేడాతో విజయం సాధించాలని గంభీర్ రచించిన వ్యూహం బెడిసి కొట్టింది. రెండో ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ సాధికారికంగా బ్యాటింగ్ చేస్తోంది. వెస్టిండీస్ ఓపెనర్ జాన్ కాంప్‌బెల్(199 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్స్‌లతో 115) సూపర్ సెంచరీతో చెలరేగగా.. షైహోప్(189 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 92 బ్యాటింగ్) సెంచరీ దిశగా సాగుతున్నాడు. అయితే తొలి ఇన్నింగ్స్‌లో భారత బౌలర్లు 81.5 ఓవర్లు బౌలింగ్ చేశారు. ఇలాంటి సమయంలో విండీస్‌ను ఫాలో ఆన్ ఆడించడం ద్వారా భారత బౌలర్లు మళ్లీ బౌలింగ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దాంతో వారిపై అదనపు ఒత్తిడి నెలకొంది. వారు గాయాల బారిన పడే అవకాశం కూడా ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో కుల్దీప్ యాదవ్ ఒక్కడే 27 ఓవర్లు బౌలింగ్ చేయగా.. జడేజా 19 ఓవర్లు వేసాడు. ఫాలో ఆన్ ఆడించకుండా టీమిండియా బ్యాటింగ్ చేసుంటే భారత బౌలర్లకు తగిన విశ్రాంతి లభించేది. అప్పుడు మరింత హుషారుగా బౌలింగ్ చేసేవారు. కానీ గంభీర్ నిర్ణయం కారణంగా బౌలర్లతో పాటు బ్యాటర్లకు విశ్రాంతి లేకుండా పోయింది. రోజంతా ఫీల్డింగ్ చేసి బ్యాటర్లు బరిలోకి దిగాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఆఖరి రోజు పిచ్‌పై పగుళ్లు ఏర్పడి ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా స్పిన్నర్లకు అనుకూలంగా మారి బ్యాటింగ్ కష్టమయ్యే ఛాన్స్ ఉంది. అదే జరిగితే టీమిండియా 250ం రన్స్ టార్గెట్‌ను కూడా ఛేజ్ చేయడం కష్టంగా మారుతుంది. ఏది ఏమైనా గంభీర్ అనాలోచిత నిర్ణయం టీమిండియా కొంపముంచే అవకాశం ఉందని క్రికెట్ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# భారత్‌కు సెమీస్ ఛాన్స్‌లు ఉన్నాయా!




2025 మహిళల వరల్డ్‌కప్‌టోర్నమెంట్‌లో టీమ్‌ఇండియాకు వరుస షాక్‌లు తగిలాయి. విశాఖపట్టణం వేదికగా జరిగిన చివరి రెండు మ్యాచ్‌ల్లోనూ హర్మన్‌సేనకు ఓటములు ఎదురుయ్యాయి. మొన్న సౌతాఫ్రికా మ్యాచ్‌లో ఓడగా, తాజాగా ఆస్ట్రేలియా చేతిలోనూ భారత్ పరాజయం పాలైంది. దీంతో టీమ్‌ఇండియా సెమీ ఫైనల్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. టోర్నీలో టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగిన భారత్, అందుకు తగ్గట్లే తొలి రెండు మ్యాచ్?ల్లో విజయం సాధించింది జోరు మీద కనిపించింది. తొలి మ్యాచ్‌లో శ్రీలంకపై ఆధిపత్యం చలాయించిన భారత్ డక్ వర్త్ లూయిస్ పద్ధతిలో 59 పరుగుల తేడాతో నెగ్గింది. ఆ తర్వాత చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పైనా అదే ఆధిపత్యం ప్రదర్శించింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో పాక్‌పై టీమ్‌ఇండియా ఘన విజయం సాధించింది. దీంతో రెండు మ్యాచ్‌ల్లోనూ నెగ్గి 4 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో వం-సగా రెండు విజయాలతో టీమ్‌ఇండియా హ్యాట్రిక్?పై కన్నేసింది. అదే జోరులో అచ్చొచ్చిన విశాఖపట్టణం వేదికగా సౌతాఫ్రికాను కూడా చిత్తు చేయాలని భావించింది. బ్యాటింగ్‌లో రిచా ఘోష్ (77 బంతుల్లో 94 పరుగులు) పోరాటంతో భారత్ 251 పరుగుల గౌరవప్రదమైన స్కోర్ సాధించింది. సౌతాఫ్రికా ఛేజింగ్?లో 81 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. దీంతో భారత్ హ్యాట్రిక్ కొట్టడం పక్కా అనుకున్నారంతా. కానీ ఆ తర్వాత సీన్ మారింది. ఆఖర్లో భారత్ పట్టుతప్పింది. నదినె డి క్లర్స్ (84లి), లారా వోల్వార్ట్ (70), చోలే ట్రైఆన్ (49) రాణించడంతో టీమ్‌ఇండియాకు ఓటమి తప్పలేదు. మహిళల క్రికెట్?లో బలమైన ప్రత్యర్థి అయిన ఆస్ట్రేలియాతో భారత్ ఆదివారం తలపడింది. ఈ మ్యాచ్‌లో భారత్ బ్యాటింగ్ చేసిన విధానం చూసి ఈసారి విజయం పక్కా అనుకున్నారంతా. ఓపెనర్లు మంధాన (80), ప్రతీక (75) రఫ్ఫాడించడంతో టీమ్‌ఇండియా 330 పరుగులు చేసింది. కానీ ఛేదనలో కెప్టెన్ అలీసా హీలీ (140) భారీ శతకంతో ఆసీస్?ను పోటీలో ఉంచింది. చివర్లో వికెట్లు టపటపా పడినా ఎల్లిస్ పెర్రి (47) క్రీజులో నిలబడి జట్టుకు విజయం అందించింది. దీంతో భారత్?కు వరుసగా రెండో ఓటమి ఎదురైంది. ఈ టోర్నీలో భారత్ ఇప్పటిదాకా నాలుగు మ్యాచ్‌లు ఆడింది. అందులో రెండు విజయాలు, అన్నే ఓటములతో 4 పాయింట్లతో ఉంది. దీంతో ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ం0.682 నెట్‌రన్‌రేట్‌తో మూడో స్థానంలో కొనసాగుతోంది. 7 పాయింట్లతో ఆసీస్, 6 పాయింట్లతో ఇంగ్లాండ్ తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. అయితే టోర్నీలో భారత్ ఇంకా మూడు మ్యాచ్?లు ఆడాల్సి ఉంది. గ్రూప్ స్టేజ్ ముగిసేసరికి పాయింట్ల పట్టికలో టాప్ నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీస్?కు చేరుకుంటాయి. ఈ లెక్కన ప్రస్తుతానికి భారత్?కు ఇంకా సెమీ ఫైనల్ ఛాన్స్?లు ఉన్నాయి. ప్రాక్టికల్?గా టీమ్‌ఇండియా రేస్?లోనే ఉంది. కానీ, సెమీస్ బెర్తు దక్కించుకోవడం మాత్రం అంత ఈజీగా ఏమీ కనిపించడం లేదు. టీమ్‌ఇండియా తమ తదుపరి మ్యాచ్‌లు ఇంగ్లాండ్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్?తో ఆడాల్సి ఉంది. అయితే ఈ మూడింటిలో భారత్ కచ్చితంగా కనీసం రెండు మ్యాచ్?ల్లో నెగ్గాల్సి ఉంటుంది. అలా అయితేనే భారత్ సెమీ ఫైనల్ రేసులో సజీవంగా ఉంటుంది.

టీమ్‌ఇండియా తదుపరి మూడు మ్యాచ్‌ల్లోనూ నెగ్గితే ఖాతాలో 10 పాయింట్లు ఉంటాయి. అప్పుడు ఇతర జట్ల ఫలితాలపై సంబంధం లేకుండా భారత్? సెమీస్?కు అర్హత సాధిస్తుంది ఒకవేళ భారత్ ఈ మూడింట్లో రెండు నెగ్గి, ఒకదాంట్లో ఓడితే అప్పుడు 8 పాయింట్లు ఉంటాయి. 8 పాయింట్లతో కూడా సెమీస్‌కు క్వాలిఫై అయ్యే అవకాశాలు ఉన్నాయి. కానీ అలా అవ్వాలంటే, భారత్? నెట్ రన్?రేట్ మాత్రం సౌతాఫ్రికా, న్యూజిలాండ్ కంటే ఎక్కువగా ఉండాలిఇక టీమ్‌ఇండియా రెండు మ్యాచ్?ల్లో ఓడితే అప్పుడు 6 పాయింట్లే ఉంటాయి. సెమీస్ అవకాశాలు సంక్లిష్టంగా మారుతాయి. అప్పుడు ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. మరీ ముఖ్యంగా న్యూజిలాండ్, సౌతాఫ్రికా జట్లు తదుపరి ఆడే మ్యాచ్‌ల ఫలితాలు కీలకం అవుతాయి



# శ్రీవారి సేవలో కృతిశెట్టి

## వేరుగా వచ్చిన ఎన్టీఆర్ సతీమణి ప్రణతి

తిరుమల శ్రీవారిని సినీ నటి కృతి శెట్టి దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో ఆమె పాల్గొన్నారు. తితిదే అధికారులు ఆమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను కృతి శెట్టికి అందజేశారు. అలాగే తిరుమల శ్రీవారిని జూనియర్ ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీ ప్రణతి దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో నూతన వధూవరులు నార్నె నితిన్ దంపతులతో కలిసి స్వామివారి సేవలో ఆమె పాల్గొన్నారు. తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు.

# హిందీలో రీమేక్ కానున్న సంక్రాంతికి వస్తున్నాం




తెలుగు బ్లాక్‌బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం' ఇప్పుడు బాలీవుడ్‌లో రీమేక్ కానుందంటూ నెట్టింట పలు వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. విక్టరీ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో అనీల్ రావిపూడి తెరకెకక్కించిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రం గత సంక్రాంతి 2025 సందర్భంగా విడుదలై భారీ విజయాన్ని అందుకుంది . దిల్ రాజు నిర్మించిన ఈ సినిమా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లతో ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. ఈ క్రమంలో చిత్రాన్ని బాలీవుడ్‌లో రీమేక్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు దిల్ రాజు. బాలీవుడ్ రీమేక్ స్టార్ అక్షయ్ కుమార్‌తో సంప్రదింపులు కూడా చేస్తున్నట్టు టాక్ నడుస్తుంది. అక్షయ్ కుమార్ ఇప్పటికే 'భూల్ భులయ్యా 2', 'రౌడీ రాథోర్', 'లక్ష్మీ' వంటి దక్షిణాది రీమేక్‌లతో హిట్ ట్రాక్‌లో ఉన్నారు. ఆయన మళ్లీ సౌత్ ఇండస్ట్రీ సూపర్ హిట్ చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం' లాంటి కథను ఎంచుకుంటే సేఫ్ జోన్‌లో పడతాడని విశ్లేషకులు కూడా అంటున్నారు. తెలుగులో ఈ సినిమా విజయానికి కథ కంటే కూడా వెంకటేష్ టైమింగ్, కామెడీ టచ్, అనిల్ రావిపూడి మేకింగ్ ప్రధాన కారణాలుగా నిలిచాయి. అయితే బాలీవుడ్ ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా కథ, స్క్రీన్‌ప్లేలో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. అలాంటివి లేకపోతే , ఈ సినిమా డిజాస్టర్ అయ్యే అవకాశం ఉందని నెటిజన్ల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




# ఒక్క ముద్దు సన్నివేశం లేదు

## తెలుసుకదా ట్రైలర్ విడుదలలో సిద్ధూ


సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా రూపొందిన రొమాంటిక్ డ్రామా మూవీ 'తెలుసు కదా' రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన ఈ సినిమాతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. ఈ మూవీ అక్టోబరు 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను సోమవారం విడుదల చేశారు ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అందులో టీమ్ పంచుకున్న విశేషాలివి. సిద్ధూతో రొమాంటిక్ సినిమా తీయాలనే ఆలోచన ఎలా వచ్చిందన్న ప్రశ్నకు ఈ కాన్సెప్ట్‌కు సిద్ధూ అయితేనే న్యాయం చేయగలరని అనిపించింది. ఈ సినిమా షూటింగ్ చాలా ఎంజాయ్ చేశాం అని దర్శకురాలు నీరజ కోన అన్నారు. మొదట చూపిన ప్రచార చిత్రాలకు ఇప్పుడు రిలీజ్ చేసిన వాటికి సంబంధం లేనట్లు ఉంది? కావాలనే అలాంటి పోస్టర్స్ రిలీజ్ చేశారా? అని అడగ్గా కావాలని చేసింది కాదు. సినిమా ప్రారంభించినప్పటి నుంచి ప్రచార చిత్రాలు విడుదల చేస్తూ వచ్చాం అని సిద్ధూ అన్నారు. షూటింగ్ చేసే క్రమంలో కొన్ని మార్పులు చేశాం. అందుకే అలా డిఫరెంట్‌గా ఉన్నాయి. ట్రైలర్‌తో కథను చెప్పాలని అనుకున్నాం. దీపావళికి పోటీ చాలా ఉంది. ఆ సమయంలోనే విడుదల చేయడం రిస్క్ అనిపించడం లేదా? అంటే.. రిస్క్ ఉన్నచోటే విజయం ఉంటుంది. నా గత చిత్రం అనుకున్న స్థాయిలో అలరించలేకపోయింది. ఒక సినిమా నన్ను కింద పడేస్తే.. మరొకటి టాప్‌లో చేర్చుతుందని నమ్ముతాను. ఈ సినిమాలో పాత్ర 'టిల్లు' పాత్రను పోలి ఉందా? అని అంటే...దానికి, దీనికి సంబంధం ఉండదు. ఇందులో దానికి మించిన వినోదం ఉంటుందన్నారు. ఎప్పుడూ ఇద్దరు హీరోయిన్లతో మూవీ చేస్తున్నారని ఎందుకని అడిగితే...నేను ఇప్పటివరకూ ఇద్దరు హీరోయిన్లతో చేసింది ఒకే సినిమా 'కృష్ణా అండ్ హిజ్ లేడీ'. దానిలో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారు. 'టిల్లు స్క్వేర్'లో అతిథి పాత్రలో మరో హీరోయిన్ ఉన్నారంతే. లవ్ స్టోరీ కాబట్టి దానికి తగినట్లే తెరకెక్కించారు. ఇందులో ముద్దు సన్నివేశాలు లేవు. ఒక్క ముద్దు సీన్ కూడా ఉండకూడదు అని కథ చెప్పినప్పుడే నీరజకు కండీషన్ పెట్టా. ఇది ఫ్యామిలీ మూవీ. ఇద్దరు హీరోయిన్లు, దర్శకురాలు, నిర్మాత.. అందరూ మహిళలే.. వాళ్లందరితో వర్క్ చేయడం సరదాగా అనిపించింది. రాశీ ఖన్నా అయితే క్లైమాక్స్‌లో నేను చేయను అని 40 నిమిషాలు సెట్ నుంచి వెళ్లిపోయింది. 'నా బాయ్‌ఫ్రెండ్ ఇలా చేస్తే నేను అంగీకరించను' అని పక్కకి వెళ్లి కూర్చొంది. ఇది కేవలం పాత్ర అని చెప్పి తీసుకొచ్చాను. సెట్‌లో 16 మంది మహిళలు ఉండేవారు. వాళ్లందరిలో నేను ఒక్కడినే ఉండేవాడిని. ఇకపోతే సినిమా అన్నాక.. డబ్బులు వస్తుంటాయి, పోతుంటాయి.. నాకు రికవరీ అనేది ఎమోషనల్‌గా కావాలి. ఫైనాన్షియల్‌గా కాదు. రవితేజతో గతంలో ఒక సినిమా ఎ÷-లాన్ చేశాం. కానీ, అది ఆగిపోయింది. ఒకవేళ మా ఇద్దరికీ సరిపోయే కథ ఉంటే కచ్చితంగా చేస్తాం అని సిద్ధూ అన్నారు.


# అందాలతో గత్తరలేపిన కృతిసనన్..

## చూస్తే ఫిదా అవ్వాల్సిందే..



సినీరంగంలో నటిగా గుర్తింపు తెచ్చుకోవడం అంటే అంత సులభం కాదు. ఎన్నో అవమానాలు, సవాళ్లను భరించి ఇండస్ట్రీలో ప్రతి అవకాశాన్ని అందుకుంటూ తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ హీరోయిన్ సైతం ఎలాంటి బ్యాగ్రౌండ్ సపోర్ట్ లేకుండానే సినిమా పరిశ్రమలోకి అడుగుపెట్టింది. మొదట్లోనూ ఎన్నో అవమానాలు ఎదుర్కోంది. కానీ నిశ్శబ్దంగానే ప్రతి అవకాశాన్ని అందుకుని తన ప్రతిభతో మెప్పించాలని నిర్ణయించుకుంది. సూపర్ స్టార్ మహేష్ బాబుతో తొలి సినిమా చేసిన ఈ ముద్దుగుమ్మ.. కట్ చేస్తే.. ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఉత్తమ నటిగా జాతీయ అవార్డ్ అందుకుంది. బాలీవుడ్ ఇండస్ట్రీలోని టాప్ హీరోయిన్లలో ఒకరిగా మారింది కృతిసనన్. 1990 జూలై 27న ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించింది కృతి సనన్. ఆమె తండ్రి చార్టర్డ్ అకౌంటెంట్. తల్లి ప్రొఫెసర్. చిన్నప్పటి నుంచి నటనపై ఆసక్తి. 2014లో సూపర్ స్టార్ మహేష్ బాబు సరసన 1: నేనొక్కడినే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఫస్ట్ మూవీతోనే ప్రశంసలు అందుకుంది. అదే సంవత్సరం టైగర్ ష్రాఫ్ జోడిగా హీరోపంతి సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత హిందీలో వరుస అవకాశాలు అందుకుంటూ తక్కువ సమయంలోనే వరుస అవకాశాలు అందుకున్న ఈ ముద్దుగుమ్మకు విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. హిందీలో దిల్‌వాలే, బరేలీ కి బర్ఫీ, లూకా చుప్పీ, రాబ్తా వంటి హిట్ చిత్రాలతో మెప్పించింది. 2021లో మిమి సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో ఆమె పాత్రకు జాతీయ అవార్డు అందుకుంది. ప్రస్తుతం కృతి వయసు 35 సంవత్సరాలు.





Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463